# పెన్ పవర్

11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 75 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 21 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :75 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 21 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## మావోయిస్టుల రహిత రాష్ట్రంగా ఏపీ

- దేవ్ జి తదితరులు తమ కస్టడీలో లేరు
- లొంగిపోతే పునరావసం
- రెండు రోజుల్లో 13 మంది ఎన్కౌంటర్ 50 మంది అరెస్ట్
- ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుంది
- రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా

**అల్లూరి జిల్లా ప్రతినిధి, పెన్ పవర్, నవంబర్ 20:**కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.మారేడుమిల్లి లో మావోయిస్టుల - పోలీసుల ఎదురుకాల్పుల నేపథ్యంలో ఆయన గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం లో పర్యటించారు.ఆంధ్రప్రదేశ్ పోలీస్

వివరాలు 2లో..



# ముగిసిన జగన్ విచారణ

## ఆరేళ్ల తర్వాత నాంపల్లి సీబీఐ కోర్టుకు..

- అక్రమాస్తుల కేసులో విచారణ ఎదుర్కొంటున్న మాజీ సీఎం
- హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరిన జగన్
- సాధ్యం కాదన్న సీబీఐ కోర్టు
- ప్రతి విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం
- మరోసారి విచారణను వాయిదా వేసిన న్యాయమూర్తి
- నిమిషాల వ్యవధిలోనే ముగిసిన విచారణ... సీబీఐ కోర్టు నుంచి లోటస్ పాండ్ కు చేరుకున్న జగన్
- అక్రమాస్తుల కేసులో సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్
- ఏ1గా పిలవగానే కోర్టు హాల్లోకి వెళ్లి సంతకం చేసిన వైనం
- విచారణ అనంతరం లోటస్ పాండ్ నివాసానికి తిరుగుపయనం



**పెన్ పవర్ డెస్క్:**ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత జగన్ తొలుత వెయిటింగ్ గదిలోకి వెళ్లారు. విచారణ ప్రారంభం కాగానే, కోర్టు సిబ్బంది 'ఏ1 వైఎస్ జగన్మోహన్ రెడ్డి' అని పిలిచారు. వెంటనే ఆయన కోర్టు హాల్లోకి ప్రవేశించి, న్యాయమూర్తికి నమస్కరించారు. అనంతరం, న్యాయమూర్తి సూచన మేరకు హాజరు పట్టికలో సంతకం చేశారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే జగన్‌ను కోర్టు నుంచి వెళ్లేందుకు జడ్జి అనుమతించారు. విచారణ సందర్భంగా జగన్ ను జడ్జి ఎలాంటి ప్రశ్నలు అడగలేదు. కేవలం ఆయన హాజరును మాత్రమే జడ్జి పరిగణనలోకి తీసుకుని, సంతకం చేయించుకుని పంపించి వేశారు. రాబోయే రోజుల్లో పిటిషన్లపై విచారణ జరగనుంది.

కాగా, ఈ కేసులో జగన్ తదుపరి విచారణకు ఎప్పుడు హాజరు కావాలనే అంశంపై న్యాయస్థానం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, కోర్టు నుంచి బయటకు వచ్చిన జగన్, నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసమైన లోటస్ పాండ్‌కు వెళ్లారు. లోటస్ పాండ్ వద్దకు అప్పటికే పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు చేరుకున్నాయి. లోటస్ పాండ్ లోకి కేవలం కొద్ది మంది కీలక నేతలు మాత్రమే వెళ్లారు. వీరితో జగన్ గంటన్నర



పాటు చర్చలు జరిపే అవకాశం ఉన్నట్టు సమాచారం. తెలంగాణకు చెందిన వైసీపీ కీలక నేతలు కూడా జగన్ ను కలవనున్నారు. హైదరాబాద్ నుంచి జగన్ బెంగళూరుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు, మీడియాతో జగన్ మాట్లాడతారా? అనే అంశంపై ఆసక్తి నెలకొంది.

## చేయడానికి పనులు ఉండవు, డబ్బుకు విలువ పోతుంది

### ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు



- భవిష్యత్తులో ఉద్యోగాలు ఆప్షనల్ అవుతాయన్న ఎలాన్ మస్క్
- ఏఐ, రోబోల వల్ల డబ్బుకు కూడా విలువ ఉండదని కీలక వ్యాఖ్యలు
- పేదరికాన్ని ఏఐ, హ్యుమనాయిడ్ రోబోలు పూర్తిగా రూపుమాపుతాయని జోస్యం

వివరాలు 2లో..

## కేంద్రంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఫైర్



- కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా చట్టాలు తేవడంపై అసహనం
- పార్లమెంట్ కు ఆ అధికారం లేదన్న చీఫ్ జస్టిస్
- ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టాన్ని తప్పుబట్టిన సీజేఐ

**పెన్ పవర్ డెస్క్:**కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకురావడాన్ని అత్యున్నత న్యాయ స్థానం తప్పుబట్టింది. కోర్టు తీర్పులను పక్కనబెట్టే అధికారం పార్లమెంట్ కు లేదని పేర్కొంది. ఈమేరకు 2021 లో

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

### హాజరైన మోదీ, చంద్రబాబు

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు



వివరాలు 2లో..

## బిహార్ ఎన్నికల్లో ఓటమి.. ప్రశాంత్ కిశోర్ మౌనవ్రతం

- ఎన్నికల్లో ఓటమి... మౌన దీక్ష చేపట్టిన ప్రశాంత్ కిశోర్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ మౌన దీక్ష
- పశ్చిమ చంపారన్‌లోని గాంధీ ఆశ్రమంలో ఒక రోజు పాటు దీక్ష
- మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి దీక్ష ప్రారంభం
- మూడేళ్ల క్రితం ఇదే ప్రాంతం నుంచి పాదయాత్ర మొదలుపెట్టిన పీకే

వివరాలు 2లో..



### గతేడాది 31 కోట్ల మంది మహిళలపై

## లైంగిక దాడులు!

- ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు హింసకు బాధితులే
- రెండు దశాబ్దాలుగా హింస నివారణలో పురోగతి నామమాత్రం
- భాగస్వామి చేతిలో 1.25 కోట్ల మంది బాలికలు హింసకు గురి




**పెన్ పవర్ డెస్క్:**మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లం ఘనగా కొనసాగుతోందని, ఈ సమస్య పరిష్కారంలో గత రెండు దశాబ్దాలుగా చెప్పుకోదగ్గ పురోగతి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. నవంబర్ 25న అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది.గడిచిన 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 31.6 కోట్ల మంది మహిళలు, 1.25 కోట్ల మంది కౌమార బాలికలు లైంగిక హింసకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు (దాదాపు 84 కోట్ల మంది) తమ జీవితకాలంలో భాగస్వామి ద్వారా గానీ, ఇతరుల వల్ల గానీ హింసను ఎదుర్కొన్నారని, 2000 సంవత్సరం నుంచి ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని నివేదిక పేర్కొంది.15-19 ఏళ్ల వయసున్న బాలికల్లో 16 శాతం మంది (1.25 కోట్లు) తమ భాగస్వామి చేతిలో శారీరక లేదా లైంగిక హింసకు గురైనట్లు తేలింది. భాగస్వామి

వివరాలు 2లో..

## విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

వివరాలు 2లో..




## సీబీఐ కోర్టులో జగన్, సునీత.. ఎదురుపడ్డా మాటల్లేవ్, పలకరింపుల్లేవ్!

- నాంపల్లి సీబీఐ కోర్టులో ఎదురుపడిన జగన్, సునీత
- అక్రమాస్తుల కేసు విచారణకు హాజరైన జగన్
- వివేకా హత్య కేసు పిటిషన్‌పై విచారణకు వచ్చిన సునీత



**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ సునీత, అక్రమాస్తుల కేసు విచారణ నిమిత్తం వైసీపీ అధినేత ఒకే సమయంలో కోర్టుకు హాజరయ్యారు. అయితే, కోర్టు ప్రాంగణంలో ఎదురుపడినప్పటికీ జగన్ తన సోదరి సునీతను పలకరించకుండానే వెళ్లిపోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే, వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును కొనసాగించాలన్న

వివరాలు 2లో..

## ఈ నెల 24 నుంచి రైతన్నా,మీకోసం

### 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# రప్పా.. రప్పా.. మార్మోగిన హైదరాబాద్!

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి హైదరాబాద్ పర్యటన తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అక్రమాస్తుల కేసులో కోర్టు వాయిదాకు వచ్చిన జగన్ కు స్వాగతం పలికేందుకు ఆ పార్టీ కార్యకర్తలు ఉత్సాహం చూపారు. వారి అభిమానాన్ని ఎవరూ కాదనకపోయినా, కొందరు అత్యుత్సాహంతో '2029లో రప్పా.. రప్పా' అంటూ పోస్టర్లు ప్రదర్శించడమే అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. కోర్టుకు వచ్చిన సమయంలో ఇలాంటి పోస్టర్లు ప్రదర్శించి ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.కొద్ది నెలల క్రితం జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లె పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ రప్పా.. రప్పా కటౌట్లు దర్శనమిచ్చాయి. తాము మళ్లీ అధికారంలోకి వస్తే టీడీపీ కార్యకర్తలను 'రప్పా.. రప్పా' నరికేస్తాం అంటూ పోస్టర్ ప్రదర్శించిన ఓ వైసీపీ కార్యకర్తను పోలీసులు అప్పట్లో అరెస్టు చేశారు. ఇక ఈ తరహా బెదిరింపు రాజకీయాలే వైసీపీ మానటం లేదని టీడీపీ సోషల్ మీడియా తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ విషయంలో స్పందించిన జగన్ 'రప్పా.. రప్పా' అనేది సినిమా డైలాగ్ కదా? సినిమా డైలాగులు చెప్పినా తప్పే అంటారా? అంటూ అప్పట్లో వెనకేసుకొచ్చారు.ఇక అప్పటి నుంచి జగన్ ఎక్కడికి వెళ్లినా రప్పా.. రప్పా డైలాగులు ఉన్న పోస్టర్లే జగన్మోహనరెడ్డికి స్వాగతం పలుకుతున్నాయి. చివరికి హైదరాబాదులో కోర్టుకు వచ్చిన సందర్భంలోనూ అవే పోస్టర్లను ప్రదర్శించడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే కార్యకర్తలు అత్యుత్సాహంతో చేస్తున్న ఈ ప్రదర్శన పార్టీకి నష్టం చేస్తుందని కొందరు సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. సీనియర్ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు సైతం ఈ రప్పా రప్పా డైలాగులను గతంలో ఒకసారి తప్పుబట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతుండగా, ఓ కార్యకర్త రప్పా రప్పా నినాదాలు చేయడాన్ని ఆయన వారించారు.ఈ పరిస్థితుల్లో రప్పా.. రప్పాయే వైసీపీ ఎన్నికల నినాదంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు అధికార కూటమి వైసీపీ 'రప్పా.. రప్పా' నినాదాలుపై తీవ్రంగా స్పందిస్తోంది. అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేస్తామని చెప్పకుండా.. రప్పా.. రప్పా అంటూ బెదిరింపులేంటి అంటూ ప్రశ్నిస్తోంది. అయితే ఈ విషయంలో వైసీపీ అధినేత జగన్ ఆలోచన ఏంటీ అన్నది అంతుచిక్కడం లేదని అంటున్నారు. పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపడానికి ఆయనే ఈ తరహా ప్రచారాన్ని కోరుకుంటున్నారా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ဝ

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

**విజయానికి షార్ట్ కట్ లేదు**

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు.చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని" నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

**పిల్లలను విలువలతో పెంచాలి**

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన"ని నారా భువనేశ్వరి తెలిపారు.

# ఈ నెల 24 నుంచి రైతన్నా,మీకోసం

వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు.

ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

**ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి**

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు. "రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేయడానికి పనులు ఉండవు, డబ్బుకు విలువ పోతుంది

ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ, హ్యూమనాయిడ్ రోబోల విస్తృతితో భవిష్యత్తులో ఉద్యోగాలు చేయడం అనేది కేవలం ఒక ఐచ్ఛికం (ఆప్షనల్)గా మారుతుందని, డబ్బుకు కూడా పెద్దగా ప్రాధాన్యత ఉండదని జోస్యం చెప్పారు. వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ కూడా పాల్గొన్నారు.రాబోయే పది, ఇరవై ఏళ్లలో మనుషులు చేయడానికి పనులేమీ ఉండవని మస్క్ అన్నారు. "భవిష్యత్తులో చాలా పనులు ఆప్షనల్‌గా మారతాయి. ఇప్పుడు మనం క్రీడలు లేదా వీడియో గేమ్స్‌ను ఎలా ఆడుతున్నామో, రేపు ఉద్యోగం కూడా అలాగే ఉంటుంది. అవసరం కోసం కాకుండా కేవలం అభిరుచిని బట్టి పనులు చేసే రోజులు రానున్నాయి" అని మస్క్ వివరించారు. ఏఐ, రోబోటిక్స్ పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తాయని ఆయన గట్టిగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. పేదరికం ఒక సామాజిక సమస్య కాదని, అదొక ఇంజినీరింగ్ సమస్య అని అభివర్ణించారు.

"ఏఐ, రోబోటిక్స్ ప్రాథమిక వస్తువులు, సేవల ఖర్చులను గణనీయంగా తగ్గిస్తాయి. తద్వారా పేదరికం అంతమవుతుంది. ఏఐ, హ్యూమనాయిడ్ రోబోలు అందరినీ ధనవంతులుగా మారుస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. హ్యూమనాయిడ్ రోబోల తయారీలో టెస్లా అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే వేదికపై ఉన్న ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఉద్యోగాల్లో గణనీయమైన మార్పులు వస్తాయని అంగీకరించారు.

# కేంద్రంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఫైర్

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ ట్రైబ్యునల్‌తో పాటు పలు ట్రైబ్యునళ్లు రద్దయ్యాయని మద్రాస్ బార్ అసోసియేషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టం అమలును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో న్యాయస్థానం కొట్టివేసిన చట్టాలకు.. వాటి నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసి కొత్త చట్టాలు తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కోరగా.. సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసు ప్రాధాన్యతను బట్టి అవసరమైతే తామే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తామని చెప్పారు.

దీంతో ప్రభుత్వ న్యాయవాది విచారణకు వాయిదా కోరగా సీజేఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను పదవీ విరమణ పొందే వరకూ ఈ కేసులో తీర్పు రావద్దని కోరుకుంటున్నారా?' అంటూ ప్రభుత్వ న్యాయవాదిని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను ఉల్లంఘించడం సరికాదని పేర్కొంటూ.. ట్రైబ్యునళ్ల సంస్కరణ 2021 చట్టంలోని కీలక నిబంధనలను కొట్టివేస్తూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీర్పు వెలువరించారు.

# గతేడాది 31 కోట్ల మంది మహిళలపై లైంగిక దాడులు!

- మొదటి పేజి తరువాయి

ద్వారా జరిగే హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, గత 20 ఏళ్లలో ఏటా కేవలం 0.2 శాతం మాత్రమే తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. భాగస్వాములు కాకుండా ఇతరుల వల్ల 15 ఏళ్ల వయసు నుంచి 26.3 కోట్ల మంది మహిళలు లైంగిక హింసకు గురయ్యారని, అయితే సామాజిక అపవాదు, భయం కారణంగా కొందరు వెల్లడించరని, దాని వల్ల ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు."మహిళలపై హింస మానవాళి ఎదుర్కొంటున్న పురాతన, విస్తృతమైన అన్యాయాలలో ఒకటి. అయినా దీనిపై చర్యలు చాలా తక్కువగా

ఉన్నాయి. జనాభాలో సగం మంది భయంతో జీవిస్తున్న ఏ సమాజాన్నీ సురక్షితమైనదిగా పిలవలేం" అని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, నివారణ కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని, బాధితులకు అండగా నిలిచే వ్యవస్థలను బలోపేతం చేయాలని నివేదిక పిలుపునిచ్చింది.

# మావోయిస్టుల రహిత రాష్ట్రంగా ఏపీ

- మొదటి పేజి తరువాయి

శాఖ గత రెండు రోజులుగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నడుపుతున్న 'ఆపరేషన్ సంభవ్'లో భారీ విజయం సాధించినట్టు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ (డీజీపీ) హరీశ్ కుమార్ గుప్తాపత్రికా ముఖంగా వివరించారు. ఆపరేషన్ నేపథ్యాన్ని గమనిచేందుకు ఆయన హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరంపత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ సమయంలో మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో 13 మంది నక్సలైట్లు హతమైనట్టు వివరించారు. మరణించినవారిలో ప్రముఖ మావోయిస్టు నాయకులు హిడ్మ, టెక్ శంకర్ కూడా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ చర్యలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 50 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు కూడా ప్రకటించారు.ఈ విజయం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు , రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం యొక్క సమన్వయ ప్రయత్నాల ఫలితమని డీజీపీ స్పష్టం చేసారు. ఈ జాయింట్ ఆపరేషన్లో పోలీసులు నక్సలైట్ల నుండి భారీ సంఖ్యలో ఆయుధాలు, బుల్లెట్స్, పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రిని రికవరీ చేయడంలో విజయం సాధించారు. ఈ స్వాధీనం వలన నక్సల్ సంస్థకు తీవ్రమైన నష్టం కలిగినట్టు పోలీసులు భావిస్తున్నారు అని తెలిపారు. గత జూన్ నెలలో జరిగిన ఎన్కౌంటర్ సందర్భంలో కూడా నక్సలైట్లకు భారీ నష్టం జరిగినప్పటికీ, పోలీసులు వారిని లొంగిపోవాలని ఆహ్వానించినా, ఆ మార్గంలో వారు అడుగు పెట్టడానికి నిరాకరించారనిగత సంఘటనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తిరిగి మావోయిస్టులను లొంగిపోవాలని కోరారు. తమ హింసా మార్గాన్ని వదిలి, జనజీవన స్రవంతిలో కలసి రావాలని ఆహ్వానించారు, వారి సాధారణ జీవితం గడపడానికి పోలీస్ శాఖ, ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేసారు.రాష్ట్రాన్ని పూర్తిగా నక్సల్ రహితంగా మార్చడమే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క అంతిమ లక్ష్యమని డీజీపీ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యం సాధించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాఫీగా జరగవచ్చని ఆయన అన్నారు.ఈ ఆపరేషన్ యొక్క విజయానికి కీలకమైన భూమిక పోషించిన అన్ని పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారికి విలువైన సమాచారం అందించి సహకరించిన ప్రజలకు డీజీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సంభవ్ ఇంకా పూర్తి కాలేదు మరియు అది మరింత తీవ్రంగా కొనసాగుతుంది. నక్సలిజం వైపు చూపుతున్న ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకునే లక్ష్యంతో ఈ చర్యలు కొనసాగబడతాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం నక్సల్ నాయకులు దేవ్ జి , మల్ల రాజారెడ్డి పోలీస్ అదుపులో లేరని కూడా ధృవపరిచారు.ఈ ఆపరేషన్ విజయం రాష్ట్ర భద్రతా దిశగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క దృఢ నిబద్ధతకు సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. రాష్ట్రం యొక్క సురక్షిత భవిష్యత్తు సమగ్ర అభివృద్ధి కోసం నక్సలిజం వంటి అంతరాయ శక్తుల మీద దాడులను పోలీస్ శాఖ దీర్ఘకాలిక వ్యూహం భాగంగా కొనసాగించనుంది అని స్పష్టం చేసారు.

# సీబీఐ కోర్టులో జగన్, సునీత.. ఎదురుపడ్డా మాటల్లేవ్, పలకరింపుల్లేవ్!

- మొదటి పేజి తరువాయి

పిటిషన్‌పై వాదనల కోసం సునీత కోర్టుకు వచ్చారు. అదే సమయంలో, తనపై ఉన్న అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా జగన్ కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో కోర్టులో సునీతను చూసినప్పటికీ, జగన్ ఆమెతో మాట్లాడకుండా, పలకరించకుండానే ముందుకు సాగిపోయారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు, వేర్వేరు కేసుల నిమిత్తం ఒకేసారి కోర్టుకు రావడం, కనీసం పలకరించుకోకపోవడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. వివేకా హత్య కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాబాయ్ కుమార్తెను జగన్ పలకరించకపోవడం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది.

# బిహార్ ఎన్నికల్లో ఓటమి.. ప్రశాంత్ కిశోర్ మౌనవ్రతం


బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహిస్తూ ప్రశాంత్ కిశోర్ ఒకరోజు మౌనవ్రతం చేపట్టారు. ప్రధాని మోదీ, ఎన్డీయే నాయకుల సమక్షంలో నీతీశ్ కుమార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ వ్రతం చేపట్టడం గమనార్హం. ఇటీవల ప్రశాంత్ కిశోర్ విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ పరాజయానికి 100 శాతం బాధ్యత తనదేనన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం.. తాజాగా భితిహర్వా గాంధీ ఆశ్రమంలో ఈ మౌనవ్రతాన్ని చేపట్టారు. ఇది ఈరోజు మొత్తం కొనసాగుతుందని పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ.. అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ప్రతి నియోజకవర్గంలో 60వేల మంది లబ్ధిదారులకు నీతీశ్ ప్రభుత్వం రూ.10వేలు చొప్పున ఇవ్వకుంటే ఆ పార్టీ 25 స్థానాలకే పరిమితమయ్యేదన్నారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే.. అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు.ఇక, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను.. 202 సీట్లు దక్కించుకొని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. నేడు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది.నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# సిబిఐ కోర్టుకి షెడ్యూల్ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి...రాచకొండ లక్ష్మయ్య.




ఎన్ పవర్, గుంటూరు, నవంబర్, 20.

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించడం అలవాటు గా మార్చుకున్న వైసిపి అధ్యక్షుడు అక్రమాస్తుల కేసులో కోర్టులనే శాసించేలా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ఫలానా సమయంలో వస్తానని గంట పాటు కూర్చుంటానని సిబిఐ కోర్టుకి షెడ్యూల్ ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది కోర్టుకు రావడానికి మంది మార్బలం అవసరం లేదు సింగల్ గా రావచ్చు పని చూసుకొని వెళ్ళిపోవచ్చు కానీ జగన్మోహన్ రెడ్డి కోర్టుకు రాకుండా అల్లర్లు గొడవలు సృష్టించి ఆలోచనతో ఈ కారణం చేత నేను కోర్టుకి రాలేకపోతున్నానని దొంగ సందేహం దుర్మార్గమైన సందేహాన్ని పంపటం తీవ్రంగా ఖండిస్తున్నాను,ఆరేళ్ల తర్వాత కోర్టుకు వెళ్ళనున్న. సందర్భంలోనూ తన అహంకారాన్ని ప్రదర్శించేలా జగన్మోహన్ రెడ్డి తీరు 20 వ తేదీన కోర్టుకు వస్తానని సిబిఐ కోర్టుకు వెళ్ళనున్న జగన్మోహన్ రెడ్డి భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చిన 75 ఏళ్ళలో కోర్టుకు షెడ్యూల్ ఇచ్చిన వారు లేరంటూ న్యాయ నిపుణుల విషయమూ న్యాయ వ్యవస్థ పట్ల జగన్మోహన్ రెడ్డి కు ఎప్పుడూ చిన్న చూపే ఉందంటూ చర్చ తన హయాంలో న్యాయ వ్యవస్థ పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు న్యాయమూ ర్తులపై వ్యక్తి గత ఆరోపణలు చేయించిన జగన్మోహన్ రెడ్డి న్యాయస్థానాలను వైసిపి నేతలు అవమానించడం దూషించడం పై నాడు ఏకంగా సిబిఐ దర్యాప్తు అరెస్టులు అయినా తీరు మార్చుకొని వైసిపి నేతలు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో 2019 మార్చిలో కోర్టుకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి ఆ తర్వాత ముఖ్యమంత్రి హోదాలో 2020 జనవరిలో కోర్టు బోను ఎక్కిన జగన్మోహన్ రెడ్డిఇప్పుడు ప్రతిపక్ష హోదా లేకుండా ఎమ్మెల్యే హోదాలో కోర్టుకు వెళ్తున్న జగన్మోహన్ రెడ్డి 2013 సెప్టెంబర్ 23 వ తేదీన జగన్మోహన్ రెడ్డి కి బెయిల్ పై 12 ఏళ్ళుగా బెయిల్ పై బయట తిరుగుతున్న నేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోర్టు షెడ్యూల్ పై సోషల్ మీడియాలో విస్తృత చర్చలు జరుగుతున్నాయి జగన్మోహన్ రెడ్డి కోర్టు కూడా కండిషన్ పెట్టే స్థాయికి వచ్చినాడు 11:30 కి వచ్చి 12:30 కి వెళతాను అనే సందేశం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇక్కడ ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి ఒక న్యాయం సామాన్య ప్రజానీకానికి ఒక న్యాయమా అనే చర్చ జరుగుతున్నది ఇది న్యాయమా అన్యాయమా అని ప్రజలు సందేహ పడుతున్నారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అవేదన వ్యక్తం చేశారు

## నరసరావుపేట నియోజకవర్గం లో 50 మంది
# ఇమామ్-మౌజమ్‌లకు గౌరవ వేతనం పంపిణీ

**పంపిణీ చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**




నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 20 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ కింద అమలు చేస్తున్న ఇమామ్%-%మౌజమ్‌ల గౌరవ వేతన పథకాన్ని సక్రమంగా కొనసాగిస్తూ, ఇటీవల రూ.90 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మొత్తంలో 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బకాయిలు కూడా ఉన్నాయి. ఈ నిధుల ఆధారంగా నరసరావుపేట నియోజకవర్గంలోని 50 మంది ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం నేరుగా ఖాతాల్లో జమ చేశారు. నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వయంగా ఇమామ్‌లకు నెలకు రూ.10,000 చొప్పున, మౌజమ్‌లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందజేశారు. డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం మైనారిటీ సోదరుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతుందాన్నారు. గత ప్రభుత్వం వదిలేసిన బకాయిలను కూడా క్లియర్ చేస్తూ, ఈ పథకాన్ని నిరంతరం కొనసాగిస్తున్నాం అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అందరికీ ఈ పథకం అమలు అవుతుందని చెప్పారు. ముస్లిం మైనార్టీలు భక్తి తో అల్లాను ఆరాధించడానికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ గౌరవ వేతన పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లిం మైనార్టీ పిల్లలకి చదువుకోటానికి ఆర్థిక చేయూత కల్పించామని, అలాగే నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత డిసెంబర్ 2024లో కూడా ఈ గౌరవ వేతనాన్ని రూ.10,000 (ఇమామ్‌లకు), రూ.5,000 (మౌజమ్‌లకు)గా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వంలో నరసరావుపేట నియోజకవర్గం మైనారిటీ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రంలోనే అగ్రభాగంలో నిలిచిందని, ఈ కార్యక్రమానికి హాజరైన ఇమామ్‌లు, మౌజమ్‌లు, మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ని సన్మానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపి కొనియాడారు. కూటమి ప్రభుత్వం చల్లగా ఉండాలని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఘనంగా బిల్వార్చన కార్యక్రమం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 20 : నరసరావుపేట-సత్తెనపల్లి రోడ్‌లోని కోటబజార్ మహాలక్ష్మి చెట్టు పక్క వీధిలో ఉన్న ప్రసిద్ధ గాంచిన శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి కొప్పురావూరు దేవస్థానంలో, కార్తీక మాసం చివరి రోజు గురువారం నాడు అన్నాభిషేకం మరియు బిల్వార్చన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చబడ్డాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చి, శివయ్య వారి దివ్య కృప కటాక్షాలను పొందడానికి క్యూల్లో నిలుచున్నారు. ఆలయ ప్రాంగణం అంతా పండుగలా మారి, భక్తజనాలతో కళకళలా డింది. దేవస్థానం పురోహితుల పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల మధ్య దేవస్థానానికి విశేష అలంకరణలు చేయగా, అనంతరం బిల్వార్చన, అన్నాభిషేకం, నైవేద్యాలు

**పూర్వాపర నియమాలతో భక్తి వైభవంగా నిర్వహించబడ్డాయి.**

మహాలింగేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చి, ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మి కంగా మార్చారు. పుష్పాలతో, దీపాలతో, పవిత్ర బిల్వదళాలతో అందించిన అలంకార దర్శనం భక్తులను అమితానందానికి గురిచేసింది. పట్టణం నలుమూలల నుంచే కాక, సమీప చుట్టుపక్కల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు మాట్లాడుతూ ం ఈ పవిత్ర కార్తీక మాసాన చివరి రోజు శివయ్యకు బిల్వార్చన చేసి, అన్నాభిషేకంలో పాల్గొనడం మా కుటుంబాలకు శుభాన్ని, సుఖశాంతులను, అష్ట ఐశ్వర్యాలను ప్రసా దిస్తుంది అని తెలిపారు. పూజలు ముగిసిన అనంతరం ఆలయ ధర్మకర్త కొంతమంది దాతలు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తిగీతాలు, వేదధ్వనులు, సాంప్రదాయ వాద్యాల నాదాల తో నిండిపోగా భక్తులు దైవానందంతో తులసిదళమై భక్తిసౌరభాన్ని ఆస్వాదించారు. ఆలయ ధర్మకర్త మాట్లాడుతూకార్తీక మాసం ప్రతి రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించాం. చివరి రోజు అన్నాభిషేకం, బిల్వార్చనకు భారీగా భక్తులు రావడం మా ఆలయానికి ప్రత్యేక గౌరవం. భక్తులు పొందిన ఆధ్యాత్మిక అనుభూతి మరింత మంచి దినాలను తీసుకురావాలని కోరుకుంటున్నాం అని అన్నారుఆలయ సిబ్బంది, పురోహితులు, సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు పటిష్ట చర్యలు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 20: చిలకలూరిపేట: చిలకలూరిపేట-ఓడరేవు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ రహదారిని రూరల్ సీఐ సుబ్బా నాయుడు, ఎస్సై అనిల్ సందర్శించారు. ముఖ్యంగా, పసుమర్రు వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రమాదాలు జరుగకుండా హెచ్చరిక బోర్డులు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి, చర్యలు చేపట్టాలని పోలీసులు నేషనల్ హైవే (ఎన్ హెచ్) అధికారులను కోరారు

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



పెన్ పవర్, నవంబర్ 20, సంతమాగులూరు : సంతమాగులూరు శాఖ గ్రంథాలయము లో గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఏడవ రోజు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతమాగులూరు మండల పరిషత్ అధ్యక్షులు ఏనుబర్ల ఎలమంద హాజరైనారు. . ఈ సందర్భంగా గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చే పాఠకులు బొడ్డు గోవిందరాజులు ని సన్మానించారు . అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో సంతమాగులూరు సర్పంచ్ పుచ్చకాయల నాగేశ్వరావు, కార్తికేయ విద్యాసంస్థల అధినేత పి. వై. శివ రెడ్డి మరియు స్థానిక బీ.సీ హాస్టల్ వార్డెన్ వై. చెన్నకేశవులు, 45 మంది విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ అనధికార విలీనం నాలుగు గ్రామాలకు శాపంగా మారింది

**గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాలు గత పాలకుల నిర్లక్ష్యం, దోపిడీతో అభివృద్ధికి దూరమయ్యాయి.**
**పసుమర్రు గ్రామ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.30లక్షలు మంజూరయ్యాయి.**
**పలు గ్రామాలకు ఉపయోగపడే లిఫ్ట్ ల పునరుద్ధరణ పనులకు త్వరలోనే టెండర్లు.**
**పసుమర్రులో రూ.20 లక్షలతో చేపట్టే అభివృద్ధిపనులు..**
**రూ.6లక్షలతో వేసే గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు,**
**కూటమినాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 20: చిలకలూరిపేట: గత ప్రభుత్వం, గత అవినీతి మంత్రి గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాల్ని గాలికి వదిలేశారని, స్వప్రయోజనాల కోసం ఆనాడు అనధికారికంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పబ్బం గడుపుకున్నారు గానీ, గ్రామాల అభివృద్ధి, ప్రజాసమ్యల్ని పట్టించుకోలేదని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన కూటమి నాయకులతో కలిసి పసుమర్రులో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

అటో... ఇటో తేలక ఆరున్నరేళ్లు అభివృద్ధికి దూరమయ్యాయి..

అనధికార మున్సిపల్ ఎన్నికలతో అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ నిధులు లేక నాలుగు గ్రామాలు ఆరున్నరేళ్లపాటు అభివృద్ధికి దూరమయ్యాయని, వైసీపీ పాలన ప్రజలకు శాపంగా మారిందని ప్రత్తిపాటి చెప్పారు. పసుమర్రు గ్రామానికి మరీ ఎక్కువగా అన్యాయం జరిగిందన్న ఆయన.. స్థానిక రైతుల్ని కూడా దోచేశారన్నారు. పసుమర్రు గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు రూ.30లక్షల నిధులు మంజూరు చేయించారని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. సాంకేతికంగా ఇంకా పసుమర్రు పంచాయతీగా గుర్తించనప్పటికీ.. పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ.. ప్రజల బాధలు గమనించి నిధులు మంజూరు చేయించినట్టు ఆయన చెప్పారు.మంత్రి లోకేశ్ సహకారంతో పాఠశాలల అభివృద్ధికి రూ.20లక్షలు మంజూరు.. త్వరలోనే లిఫ్ట్ ఇరిగేషన్ల ఆధునికీకరణ పనులకు టెండరువిద్యాశాఖ మంత్రి లోకేశ్ సహకారంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి రూ.10లక్షలు, ఉర్దూ ప్రైమరీ స్కూల్ కు రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని.. ఆ పనులతో పాటు రూ.6లక్షలతో నిర్మించే గ్రావెల్ రోడ్డు పనులకు నేడు శంఖుస్థాపన చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ల సమస్యపై జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడానన్న ప్రత్తిపాటి.. త్వరలోనే వాటికి సంబంధించిన టెండర్లు పిలవనున్నట్టు చెప్పారు. పసుమర్రులో 6వేల ఎకరాలకు సాగునీరు, గ్రామానికి తాగునీరు అందించే రెండు లిఫ్ట్ లతో పాటు, ఇతర గ్రామాల్లోని లిఫ్ట్ లను కూడా శరవేగంగా పునరుద్ధరిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిన నాలుగు గ్రామాలను కూటమిప్రభుత్వ సహకారంతో పూర్తిగా బాగుచేస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారుకార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు జాలాది సుబ్బారావు, శ్రీనివాసరావు, గద్దె చౌదరి, చైతన్య, కిషోర్, శరత్, రఫీ, గ్రామ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

**రూ.5 లక్షల భీమ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 20 : నరసరావుపేటలోని కంభంపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాపనపల్లి నాగ సురేంద్ర ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మరణించిన నాగ సురేంద్ర కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా పథకం కింద రూ.5 లక్షల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబంలో ఒకరు కన్నుమూస్తే అది మన అందరికినష్టమే. పార్టీ సభ్యత్వం ఉన్న కుటుంబాలకు ఎల్లవేళలా పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబం ఒంటరిగా ఉండదు అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహన చోదకులకు స్వీట్లు అందజేసిన కర్లపాలెం పోలీసులు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 20

హెల్మెట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినూత్న విధానాలను ఎంచుకుంటున్నామని కర్లపాలెం రవీంద్ర తెలిపారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎస్ఐ స్టేషన్ సిబ్బంది గురువారం కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 216 పై సత్యవతిపేట సమీపంలో వినూత్న విధానంలో ప్రజలకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి చలానాలు విధించడంతో పాటు హెల్మెట్ ధరించి నిబంధనలు పాటిస్తున్న వాహన చోదకులకు మిఠాయిలు అందించి అభినందిస్తున్నారు. ఈ వినూత్న పద్ధతిని అవలంబించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు పాటించేవారిని అభినందించడం అనేది చాలా ఉత్తమమైన విధానమని కొనియాడుతున్నారుఈ సందర్భంగా కర్లపాలెం ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సిఐ, ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు విధించడంతో పాటు ఎవరైతే నిబంధనలు పాటిస్తూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరిస్తున్నారో వారిని అభినందించి వారికి స్వీట్లు అందించడం జరిగిందన్నారు. హెల్మెట్ ఎంత ముఖ్యమైనదో ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ద్విచక వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

## ఫెన్సింగ్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు హైవెండ్ విద్యార్థులు ఎంపిక



పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 20:కర్లపాలెం లోని హైవెండ్ హైస్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థులు పిట్టు భానుచంద్రారెడ్డి చుండూరు శరవాణిలు ఫెన్సింగ్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియమ్ లో ఈ నెల పద్దెనిమిదవ తేదీన జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీలలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు హైవెండ్ స్కూల్ నుంచి నంగు తరుణ్మయి,నర్రావుల నందిని పుట్టా సాయి హర్షవర్ధన రెడ్డి నంగు అరుణకుమార్ రెడ్డి ఆట్ల దివ్యశ్రీ పిట్టు భానుచంద్రారెడ్డి చుండూరు శరవాణి పగడం కళ్యాణి రావి మణికంఠ చందు వివేక్ పఠాన్ హాసన్ ఖాన్ లు ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని ఆడారన్నారు ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయిన భానుచంద్రారెడ్డి శరవాణిలు ఈ నెల 24,25,26 న కోనసీమ జిల్లా మోరి గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చాందిని తెలిపారు భానుచంద్రారెడ్డి శరవాణి పి ఈ టీ వీరశేఖర్ లను హైవెండ్ ప్రాంగణం లో అభినందించారు ఈ కార్యక్రమంలో ఎండి బొడ్డు సాయి మహేంద్ర బాబు చైర్మన్ ఉదయ చంద్ర రావు డైరెక్టర్స్ వెంకటజ్యోతి ఆంజనేయ ప్రసాద్ ఉపాధ్యాయులున్నారుభానుప్రకాష్ రెడ్డి,శరవాణి లను అభినందిస్తున్న హైవెండ్ ఎండి బొడ్డు సాయి మహేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 20.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు 39వ డివిజన్‌లో పర్యటించారు. బుధవారం ప్రజా గ్రీవెన్స్‌లో నమోదైన సమస్యలను, డివిజన్ కు నేరుగా వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు. మారుతీ నగర్, నాయీ బ్రాహ్మణ కాలనీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ఆక్రమణలు వంటి పలు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుతీ నగర్ 5వ లైన్‌లో రోడ్డుకు సంబంధించిన ఆక్రమణల పై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకొని వచ్చారు. అలాగే మారుతీ నగర్ బీసీ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి, హాల్‌కు సంబంధించిన టెండర్ వివరాలను సేకరించి తనకు అందించాలని అధికారులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ముస్లింల స్మశాన వాటిక వద్ద జంగిల్ క్లియరెన్స్‌ను ఒక వారంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైల్వే ట్రాక్ రోడ్‌కు 3 మీటర్ల రోడ్ మంజూరు పై అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దూళిపాళ్ల ఆర్చి వద్ద రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించడమే కాకుండా, మారుతీ నగర్‌లో కొన్నిచోట్ల వీధి దీపాలు లేకపోవడంతో అవి వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## హెవీ లోడర్ వాహనాలు రాత్రి 10 గంటల నుండి
# ఉదయం 6 గంటల వరకే అనుమతి..కమిషనర్ పులి శ్రీనివాసులు..



పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 20.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో హెవీ లోడర్ వాహనాలు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకే అనుమతి ఉందని, నిబంధనలు మీరిన వాహనాలను సీజ్ చేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ పోలీస్, జిఎంసి అధికారులతో రోడ్ భద్రత కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, 150 స్క్వేర్ కిలోమీటర్ల పరిధిలోని గుంటూరు నగరపాలక సంస్థ గత ఏడాది కాలంగా విస్తృతంగా ప్రజసౌకర్యార్ధం ఎండ్ టు ఎండ్ సిసి లేదా బిటి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. పరిధికి మించి లోడ్ తో భారీ వాహనాలు నగరంలో విశృంఖలంగా రావడం వలన రోడ్, డ్రైన్ నెట్ వర్క్ సిస్టం దెబ్బతింటుందన్నారు. అలాగే వాహనాల్లోని ఇసుక, కంకర రోడ్ల మీద పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇప్పటికే పలుమార్లు ఆయా వాహనాలను నిలిపి వివరించినా మార్పు లేదన్నారు. ఇక నుండి నగరంలో ప్రవేశించే ప్రధాన మార్గాలు, సెంటర్లలో 24 గంటలు పర్యవేక్షణ చేస్తూ, నిబంధనలు మీరి నగరంలోకి వచ్చే భారీ వాహనాలను సీజ్ చేయడానికి ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ పోలీస్, జిఎంసి సిబ్బంది సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో జరిగే ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణ పనులకు అత్యవసరమైతే జిఎంసి నుండి ప్రత్యేక అనుమతి తీసుకున్న అనంతరమే నిర్దేశిత సమయమానికి ముందు వాహనాలు రావడానికి అనుమతి ఇస్తామన్నారు. నగర ప్రజలు కూడా రాత్రి 10 గంటలకి ముందు, ఉదయం 6 గంటల తర్వాత ఎక్కడైనా భారీ ట్రాన్స్ పోర్ట్ వాహనాలు నగరంలో గమనిస్తే జిఎంసి కాల్ సెంటర్ 08632345103 కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కనుక వాహన యజమానులు ప్రజా సౌకర్యార్ధం తీసుకుంటున్న నిర్ణయాలను గమనించి, సహకరించాలని కోరారు. అలాగే నగరంలో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు ఆయా ప్రాంతాల్లో పాయింట్స్ నగర వెండింగ్ కమిటి ఆధ్వర్యంలో గుర్తించి, వాటిని కౌన్సిల్ ఆమోదం కూడా పొందామన్నారు. జోన్లలో వీధి వ్యాపారులను షిఫ్ట్ చేయడానికి జిఎంసి, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త కార్యాచరణ తీసుకోనున్నారని తెలిపారు. నగరంలో పార్కింగ్ జోన్స్ ఏర్పాటు చేసి, వాటిని స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించనున్నామన్నారు. కొత్తపేటలోని వివిధ హాస్పిటల్స్ సెల్లార్ లను పార్కింగ్ కే వినియోగించాలని, రోడ్ల మీద పార్కింగ్ చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు, ఆర్టీఓ శ్రీహరి, ఎంవిఐ సౌజన్య, పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు, వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీలపై దాడులు, నేరాలు జరిగితే యంత్రాంగం తక్షణమే
# స్పందించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:






పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 20తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా స్థాయి పర్యవేక్షణ, నిఘా కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు అత్యాచార నిరోధక చట్టం రక్షణ వలయంగా ఉందని కలెక్టర్ అన్నారు. చట్టం పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంఘటనలు జరిగితే బాధితులైన వారికి న్యాయం చేయాల్సి ఉందన్నారు. జీవో 95 ఆధారంగా బాధితులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలన్నారు. పరిహారం, ఉద్యోగం కల్పించడం చట్టం నిబంధనలో ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో 152 కేసులలో బాధితులకు రూ.1.44 కోట్లు చెల్లించమన్నారు. 29 కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. మరో 265 కేసులు కోర్టు పరిధిలోనే పెండింగ్ లో ఉందన్నారు. గడిచిన మూడు నెలలలో మూడు కేసుల వారు రాజీపడగా, ఒక కేసులో ముద్దాయిలకు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆ కేసులలో బాధితులు ఉద్యోగానికి అర్హులైతే వారి వివరాలను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసులు వివరాలన్నీ గూగుల్ షీట్లో పొందుపరచాలని సూచించారు. పోలీసుల దర్యాప్తులో జాప్యం ఉండరాదన్నారు. బాధితులైన వారికి తక్షణమే న్యాయం చేయడం చట్టం బాధ్యతగా ఆయ న వివరించారు సఫాయీ కర్మచారుల రహిత సమాజం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సఫాయీ కర్మచారుల జిల్లాస్థాయి నిఘా కమిటీ సమావేశం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో సఫాయి కర్మచారులు నమోదు కాలేదన్నారు. గ్రామ పంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో ఆయా శాఖల ద్వారా విచారించినప్పటికీ ఆ వృత్తి మనుగడలో లేదన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరగాలని ఆయన సూచించారు. పంచాయితీలు, పురపాలక సంఘాల ఆర్థిక వనరులు మెరుగుపడాలని ఆయన చెప్పారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడితే అభివృద్ధి పనులు మరింత జరిగే అవకాశం ఉందన్నారు ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కమిటీ కన్వీనర్ రాజదిబోరా, కమిటీ సభ్యులు బి పోతురాజు, భగవాన్ దాస్, వెంకటప్రసాద్, ఆల్ ఫ్రెడ్ రాజ్ సువి సాల్మన్, డి ఇమ్మానియేల్, యు సుధాకర్, వాటిలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కూటమిప్రభుత్వ సహకారంతో రూ.34 లక్షలతో
# ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాం

గత అవినీతి మంత్రి డబ్బుయావలో పడి ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరించారు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 20:

చిలకలూరిపేట: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడలేని గత పాలకులు, విషపూరిత కల్తీ మద్యాన్ని ఏరులై పారించి అమాయకుల ప్రాణాలు తీసి తమ ఖజానా నింపుకోవడంలో మాత్రం ప్రపంచస్థాయిలో పేరుపొందారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 30 వేల జనాభా ఉన్న గణపవరం గ్రామానికి పరిశుభ్రమైన తాగునీరు అందించడం గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రికి చేతకాలేదన్న ప్రత్తిపాటి.. డబ్బు యావతో ప్రజల ప్రాణాల్ని గాలికి వదిలేసి, ఆరోగ్యశాఖను అనారోగ్యానికి కేరాఫ్ గా మార్చారని మండిపడ్డారు. గురువారం ఆయన కూటమినాయకులతో కలిసి గణపవరం గ్రామ తాగునీటి అవసరాలకోసం ఏర్పాటు చేయించిన తాగునీటి ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. వాటి పనితీరును గమనించిన ప్రత్తిపాటి.. అనంతరం ప్రజలతో మాట్లాడి నీటి సరఫరాపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.డబ్బుయావ తప్ప ప్రజల గురించి ఆలోచించలేదఅవినీతి మంత్రి చేతిలో ఆరోగ్య శాఖ న్నాకూడా ఏనాడూ ప్రజల కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేకపోయారని, తమ జేబులు నింపే పనులకు మాత్రమే ప్రాధాన్యమిచ్చి.. డబ్బుయావతో చివరకు గెలిపించిన ప్రజల్ని గాలికి వదిలేశారన్నారు. డబ్బుయావ తప్ప గత పాలకులకు ఏనాడూ ప్రజల ఆరోగ్యం.. వారి సుఖసంతోషాలు గుర్తురాలేదని ప్రత్తిపాటి తెలిపారుకూటమిప్రభుత్వం వచ్చాక పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ చొరవతో రూ.34 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కరించాకూటమిప్రభుత్వం వచ్చాక ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.34 లక్షల నిధులు కేటాయించి నూతన ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సహకారంతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు. సాంకేతిక సమస్యల్ని అధిగమించి మరీ కృష్ణతేజ ప్రజలకు మేలు చేశాడన్నారు. తాగునీటి సరఫరా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో చేర్చామని, భవిష్యత్ లో నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి తెలిపారు. ఎంపీ కృష్ణదేవరాయలుని సంప్రదించి, వారితో కలిసి త్వరలోనే నూతన ఫిల్టర్ బెడ్లు ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. స్థానిక రాజీవ్ గాంధీ కాలనీ వాసుల సమస్యల్ని జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజా రమేశ్ తన దృష్టికి తీసుకొచ్చారన్న ప్రత్తిపాటి.. కాలనీ వాసులకు త్వరలోనే శ్మశాన వాటికకు అవసరమైన స్థలం కేటాయించేలా చూస్తామన్నారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజ్ లను నిర్మించేలా అధికారులకు తగిన ఆదేశాలిస్తామని ప్రత్తిపాటి చెప్పారుఫిల్టర్ బెడ్ల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, పెంటేల శేషయ్య, వలేటి హిమవంతరావు, కెల్లంపల్లి ఆచయ్య, ఎంపీడీవో స్వరూపరాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ కౌలురైతులకు వర్తింప చేయాలి.



పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 20.అన్నదాత సుఖీభవ కౌలురైతులకు వర్తింప చేసి ఆదుకోవాలని కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు.2/7 బ్రాడిపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం నూటికి 70% భూమిని సాగుచేస్తున్న కౌలురైతులకు వర్తింప చేయకుండా వుండటం సరికాదన్నారు. తాము అధికారంలోకి వస్తే యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలురైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేస్తామని అధికార, ప్రతిపక్ష పార్టీలు వాగ్దానం చేశాయని కాని ఆచరణలో వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. కౌలురైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు చేసి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర, మద్ధతు ధరలు లేక అప్పులపాల్కై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాల సాగుభూములు కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో రైల్వే లైన్ల నిర్మాణం కోసం గుంటూరు ఛానల్ పోడిగింపు కోసం జరిగే భూసేకరణకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారుకౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొట్లరామకృష్ణ, మన్నవ నాగమల్లేశ్వరరావులు మాట్లాడుతూ ఇటీవల మెంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, సిసిఐ కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం పేరుతో రైతుల ప్రత్తిని త్రిప్పి పంపడం సరికాదని ప్రభుత్వం నిర్ణయించి మద్దతు ధరకు ప్రత్తిని కొనగోలు చేయాలని కోరారు. రైతు మిత్ర గ్రూప్‌ల ద్వారా కౌలురైతులకు వ్యక్తిగత ఋణాలు ఇవ్వాలని, ఋణాల మంజూరులో రిజర్వ్ బ్యాంకు నిబంధనలు అమలు జరపాలని కోరారుఈ సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులు పి.కృష్ణ, వై.నాగేశ్వరరావు, నల్లపు నిలాంబరం తదితరులు పాల్గొన్నారు

# పుస్తక పఠనంతోనే సామాజిక చైతన్యం

పెన్ పవర్, నవంబర్ 20: నియోజకవర్గం కేంద్రమైన అద్దంకి లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజైన గురువారం ఉన్నత పాఠశాలలు, కాలేజీల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు అద్దంకి పట్టణం లోని గ్రంథాలయం దగ్గర నుండి మున్సిపల్ కార్యాలయం,పాత బస్టాండ్ మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు పుస్తకంతో నడక ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనకు సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించారు. పుస్తకం చేత పట్టుకొని పుస్తకంతో నడక ర్యాలీలో 200 మంది విద్యార్థులకు పైగా ఉన్న ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . గ్రంథాలయ వారోత్సవాల ప్రోగ్రామ్ ఆర్గనైజర్ అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుస్తక పఠనం, సాహిత్యం తోనే స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ నియంతృత్వ పోకడను ఎదిరించేలా సామాజిక చైతన్యాన్ని నింపిన గ్రంథాలయ ఉద్యమం , ఆ ఉద్యమంలో పాల్గొన్న త్యాగ ధనులకు జేజేలు జోహార్లు అని త్రిమూర్తులు అన్నారు. ప్రతి గ్రామంలోని పాఠశాలలు, వాడవాడల గ్రంథాలయాలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించేది, సామాజిక దృక్పథంతో కూడిన సామాజిక చైతన్యం అని త్రిమూర్తులు అన్నారు. గత సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ గారి చొరవతో అద్దంకి ఎన్ఎస్పి కార్యాలయ ప్రాంగణంలో అద్దంకి గ్రంథాలయమునకు 10 సెంట్లు స్థలం ఇవ్వటం జరిగిందని అందుకు ఈ సంవత్సరాంతం లోగా గ్రంథాలయ నిర్మాణ పనులు మొదలయ్యేలా మంత్రి రవికుమార్ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటారని త్రిమూర్తులు అన్నారు. ఆంధ్ర,,తెలంగాణ మరో గ్రంథాలయ ఉద్యమ కారులు, బైకుపై రెండు ఉభయ తెలుగు రాష్ట్రాలు చుట్టి వచ్చిన ఉపాధ్యాయులు మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అభివృద్ధి చదువు తోనే ముడిపడి ఉన్నదని, విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. వారం రోజులు పాటు గ్రంథాలయ వారోత్సవాలను బాధ్యతగా తీసుకొని విజయవంతం చేసిన మన్నం త్రిమూర్తులను అద్దంకి గ్రంథాలయ శాఖ సిబ్బంది శాలువా తో సన్మానించారు.






ఈ కార్యక్రమంలో ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రకాశం ప్రభుత్వ బాలుర హై స్కూల్, సాయిబాబా ఐటిఐ, శ్రీ చైతన్య పాఠశాల, విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు తోపాటు అద్దంకి గ్రంథాలయ శాఖ అధికారిని సిహెచ్ విఎల్ వసుంధర దేవి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, రిటైర్డ్ ఆర్మీ సిహెచ్ శేషారెడ్డి, రిటైర్డ్ లైబ్రేరియన్ సిహెచ్ సుగుణ రావు, రిటైర్డ్ సిండికేట్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరు బాబురావు, మల్లాది శ్రీనివాసరావు, డాక్టర్ ఆనంద్, కే బుజ్జి బాబు, సాయిబాబా ఐటిఐ ప్రిన్సిపాల్ బీరయ్య, వై ఆదినారాయణ, అబ్రహం,రాజు, నాగేశ్వరరావు, దస్తగిరి, పవన్, నాగూర్ మొదలగు వారు పాల్గొన్నారు

## ప్రధాన మంత్రి అవార్డు జిల్లా కు రావాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 20 బాపట్ల జిల్లా లో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అములు చేసి జిల్లా కు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు హల్ నందు 2026 సం, ప్రధానమంత్రి అవార్డుల కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి యం %ఓ% హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ,సి పి ఓ.ఏ ఎస్ రాజు, పి డి లు, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ సంస్థ రాధమాదవి, వెంకటేశ్వర రావు, గ్రామ వార్డుల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నా

## హెల్మెట్ లను దరించి - ప్రాణాలను కాపాడుకుందాం



పెన్ పవర్, నవంబర్ 20, సంతమాగులూరు: ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని స్థానిక ఎస్సై పట్టాభిరామయ్య అన్నారు. గురువారం మండలంలోని పుట్ట వారి పాలెం జంక్షన్ వద్ద హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనా దారులకు సలహాలు సూచనలను ఇచ్చారు. తనిఖీలో భాగంగా హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహనదారులను గుర్తించి హెల్మెట్ భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఫలితంగా, హెల్మెట్ లేని వాహనదారులు అక్కడికక్కడే హెల్మెట్లను కొనుగోలు చేసే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించినట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తిరుమల పర్యటనకు విచ్చేసిన

# గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**తిరుపతి/పెన్ పవర్/ నవంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ (గురువారం) మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరులో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.





పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి । నెల్లూరు । చిత్తూరు



గ్రేటర్" పరిధిని దీర్ఘకాలిక ప్రయోజనాలను

# దృష్టిలో ఉంచుకుని నిర్ణయించండి

**నగర మేయర్ డాక్టర్ శిరీష కి రాయలసీమ మేధావుల ఫోరం ప్రతిపాదన.**

**తిరుపతి/ పెన్ పవర్ /నవంబర్ 20:**నగర మేయర్ డాక్టర్ శిరీష కి రాయలసీమ మేధావుల ఫోరం ప్రతిపాదన. తిరుపతి మహానగర ప్రతిపాదన నేపథ్యంలో మహానగర రూపురేఖలు, సరిహద్దులు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కి రాయలసీమ మేధావుల ఫోరం విజ్ఞప్తి చేసింది. ఫోరం సమన్వయ కర్త మాకిరెడ్డి పురుషోత్తమ రెడ్డి, ప్రొఫెసర్ జయచంద్రా రెడ్డిలు మేయర్ దృష్టికి పలు అంశాలను తీసుకుని వచ్చారు.

**నగరాల అభివృద్ధి ప్రణాళికా బద్ధంగా జరగాలి.**

భవిష్యత్తు సమాజం నగరాల చుట్టూ కేంద్రీకృతం అవుతుంది . అందుకు అనుగుణంగా నూతన నగరాలు మరియు నగరాల అభివృద్ధి జరగాలి. ప్రణాళికా బద్ధంగా నగరాల రూపకల్పన , విస్తరణ జరగకపోతే భవిష్యత్తులో తీవ్ర ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొనాల్సి వస్తుంది. అనేక నగరాల ప్రతికూల అనుభవం మన తిరుపతికి రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా నీటి వనరులు , భూమి, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన.. విస్తరణ ,అభివృద్ధిలో ముందస్తు ప్రణాళికలు ఉండాలి. తిరుపతి మహానగర ప్రాంతం ఎంత పరిధిలో ఉండాలి అన్నది ముఖ్యం కాదు అవకాశాలు అవసరాలు ముఖ్యం. తిరుపతికి చుట్టూ బెంగుళూరు, చెన్నై మహానగరాలు ఉన్నాయి. అనేక కారణాల రీత్యా తీవ్ర ప్రతికూల పరిస్తితులను ఆ నగరాలు ఎదుర్కొంటున్న నేపద్యంలో రెండు నగరాల అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం తిరుపతికి ఉన్నది. మరో వైపు తిరుపతికి సమీపంలో మంచి సౌకర్యాలు ఉన్న నగరం లేదు.. కనుక తిరుపతి మహానగరం పరిధిని విసృత , దీర్ఘకాలిక ప్రయోజనాల ప్రామాణికంగా నిర్ణయం తీసుకోవాలి. అలా చూస్తే ప్రస్తుత తిరుపతి నగర సరిహద్దుల నుంచి 4 వైపుల విస్తరణ చేయాలి. చంద్రగిరి, పుత్తూరు, శ్రీకాళహస్తి, రాయలచెరువు వైపుగా తిరుపతి గ్రేటర్ రూపురేఖలు ఉండాలి.

**నీటి వనరులు, సరఫరా**

ఏ నగరం అయినా మొదట ఎదుర్కనే సమస్య నీరు.. తిరుపతి నగరంతో పాటు తిరుమల అవసరాలు కూడా అత్యంత ప్రాధాన్యత ఉన్నది. అందుకే కండలేరు నుంచి వచ్చే మల్లిమడుగు రిజర్వాయర్, రాయలచెరువు, కల్యాణి డ్యామ్.. ఏర్పేడు వైపు చెరువులు విస్తారంగా ఉన్నాయి. వాటిని పరిరక్షణ చేసుకుంటే తిరుపతి, తిరుమల నీటి అవసరాలకు ఎలాంటి ఢోకా ఉండదు.. కల్యాణి డ్యామ్, రాయలచెరువు గ్రేటర్ పరిధిలోకి రాకపోతే తదుపరి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుత తిరుపతి నగర పాలక సంస్థ ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య భూమి.. తిరుపతి నగర పరిధిలో ఉన్న భూమి టిటిడి మరియు మఠం పరిధిలో ఉండటం వల్ల ఎలాంటి అభివృద్ధి చేయాలన్న తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయి. నగర పరిధిని విసృత ప్రాతిపదికన నిర్ణయిస్తే విస్తారమైన ప్రభుత్వ భూమి అందుబాటులోకి వస్తుంది. రోడ్లు, డ్రైనేజీ, వెస్ట్ మేనేజ్ మెంట్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి సమస్య రాకుండా ఉంటుంది. ప్రస్తుత తిరుపతి చిన్న నగరం అన్ని రకాల కీలక వ్యవస్థలు ఒకే చోట కేంద్రీకృతం అయి ఉన్నాయి. మన నగర అభివృద్ధిలో టిటిడి, శ్రీవారి భక్తుల రాకపోకలు ప్రధానంగా ఉంటాయి. అందుకు అనుగుణంగా తిరుపతి నగర విస్తరణ ఉండాలి.. బస్సు సముదాయం, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆపీసులు, టిటిడి సత్రాలు నాలుగు వైపుల నిర్మాణం జరగాలి. తిరుపతి, తిరుపతి వెస్ట్,చంద్రగిరి, తిరుచానూరు, రేణిగుంట, ఏర్పేడు రైల్వేస్టేషన్లు. తిరుపతి మహానగర పరిధిలో ఉండాలి అప్పుడే హైదరాబాద్ తరహా రవాణా అభివృద్ధి జరుగుతుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు హైదరాబాద్ కు సుదూరంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణం చేసారు.. రింగ్ రోడ్డు నిర్మాణం చేసారు ప్రారంభంలో రెండు కీలక నిర్ణయాలు చేయకుండా ఉంటే నేడు హైదరాబాద్ పరిస్తితి ఊహించగలమా ? ఇప్పటికే గ్రేటర్ గా ఉన్న హైదరాబాద్, విశాఖ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి మహానగర రూపురేఖలు సరిహద్దులు ఉండాలి. ఫోరం ప్రతిపాదనలను సావధానంగా పరిశీలించిన మేయర్ డాక్టర్ శిరీష సాధ్య సాధ్యాలను అధికారులతో చర్చించి కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. తాము కూడా తిరుపతి మహానగర రూపకల్పనలో ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తూ నిర్దిష్ట ప్రతిపాదనలు కౌన్సిల్ సమావేశంలో సావధానంగా చర్చ జరిపి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు.

# గర్భవతులకు పోషకాహార కిట్స్ పంపిణీ

శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 20 :సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ యుఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో దామినీడు నందు ఉన్న 25 మంది గర్భవతులకి 18 రకాల పోషకాహర కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దామినీడు ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ దామినీడు నందు చాలా పేదవారు సరిగా పోషకాహారం తీసుకోక పోవడం పిల్లలు సరిగా జన్మించడం లేదని దీన్ని గుర్తించిన సిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ వారి సహకారంతో 18 రకాల పోషకాహర కిట్స్ అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్క గర్భిణీ మహిళా కూడా కిట్స్ నందు ఉన్న డ్రై ఫ్రూట్స్ ప్రతి రోజు ఉదయం తీసుకుని ప్రతినెల ఆరోగ్య పరిక్షలు చేసుకొని పిల్లలు ఆరోగ్యవంతంగా జన్మనివ్వాలని తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బాబు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా పుట్టాలి అంటే ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని దీనికి సంబంధించి సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ మరియు సిర్డ్స్ సంస్థ వారు



పోశాకాహర కిట్స్ అందజేయడం దీనిని అందరూ గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సిర్డ్స్ సంస్థ ద్వారా గర్భవతులకు మరియు క్షయ వ్యాధి మరియు హెచ్ఐవి ఉన్న రోగులకు పోషకాహర కిట్స్ అందజేస్తామని అందులో భాగంగా ఈరోజు 25 మంది గర్భవతులకు 18 రకాల పోషకాహర కిట్స్ అందజేశామని గర్భవతులందరూ కూడా పోషక విలువలను కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యమంతమైన పిల్లలకు జన్మనివ్వాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ వాలంటీర్స్ అరుణ లోకిత నాగరత్న రూప సంధ్య తదితరులు పాల్గొన్నారు



తిరుమల శ్రీవారి సేవలో రాష్ట్ర మంత్రి

# కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు

తిరుమల/పెన్ పవర్/నవంబర్ 20

తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అచ్చెన్న దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





# తలసేమియా బాధితులకు అండగా ఉంటాం: మంచు మనోజ్

కర్నూలు, నవంబర్ 20: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో నందమూరి మోక్షజ్ఞ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కర్నూలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హీరో మంచు మనోజ్, భూమా మౌనిక రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఇందులో భాగంగా మంచు మనోజ్ రక్తదానం చేశారు. అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడుతూ.. అన్నయ్య బాలకృష్ణ అభిమానులు తమ్ముడు మోక్షాజ్ఞ పేరుతో తలసేమియా బాధితుల కోసం రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. ఏమీ తెలియని వయసులో చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడటాన్ని చూసి మనసు భారంగా మారిందని ఆవేదన చెందారు. తలసేమియా



బాధితులకు 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాలని.. కొంతమంది పిల్లలు రక్తం అందక చనిపోతున్నారన్నారు. తలసేమియా బాధితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. టెర్రరిజమ్ ఒక సైడ్ నుంచే రాదని... అది ఎన్నో విధాలుగా వస్తుందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల ఆ డబ్బు టెర్రరిజానికి వెళ్తుందని.. డ్రగ్స్ నుంచి మన పిల్లలను కాపాడుకోవాలని మంచు మనోజ్ పేర్కొన్నారుఆ బాధ్యత అందరిదీ: భూమా మౌనికతలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులను చూస్తే బాధేస్తోందని భూమా మౌనిక రెడ్డి అన్నారు. తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేసి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అభిప్రాయపడ్డారు.

# కల్తీ నెయ్యి కేసులో.. ముగిసిన వైవీ సుబ్బారెడ్డి విచారణ..

హైదరాబాద్, నవంబర్ 20: తిరుమల శ్రీవారు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సిట్ విచారణ పూర్తయింది. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు దాదాపు ఏడు గంటల పాటు విచారించారు. కల్తీ నెయ్యి విషయంలో భిన్న కోణాల్లో వైవీ సుబ్బారెడ్డిని విచారించారు. పీఏ అప్పన్న స్టేట్‌మెంట్‌తోపాటు టీటీడీ బోర్డ్ చైర్మన్ హెూదాలో టెండర్ల నిబంధనల సడలింపుపై సైతం ప్రశ్నలు సంధించారు. ఈ విచారణ అనంతరం స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. మరోసారి అవసరమైతే విచారిస్తామని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని.. విచారణ చేపట్టింది. మధ్యాహ్నం భోజన విరామానికి ఆయనకు గంట సమయం ఇచ్చింది. అనంతరం మళ్లీ ఈ విచారణను కొనసాగించింది. దాదాపు 7 గంటలకు పైగా సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా గతంలో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న, టీటీడీ మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులను విచారణలో భాగంగా వెల్లడించిన డాక్యుమెంట్లు, స్టేట్‌మెంట్ల ఆధారంగా ఈ విచారణను సిట్ అధికారులు చేపట్టారు.



### వైకుంఠ ద్వారా దర్శనలకు కొద్దిరోజులే

# టోకెన్లు సంచలన నిర్ణయం

**చివరి 7 రోజులు టోకెన్లు లేకున్న సర్వదర్శనం..**



తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 20:తిరుమలలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వారా దర్శనం ఉంటుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలి. ఈడిప్ ద్వారా టోకెన్లు ఇస్తారు. వీళ్లను మాత్రమే మొదటి 3రోజులు దర్శనానికి అనుమతిస్తారు. తర్వాత 7రోజులు సర్వదర్శనం (ఉచితం) ఉంటుంది. టోకెన్లు లేకుండా భక్తులు దర్శనానికి వెళ్లవచ్చు. తిరుమల, తిరుపతి వాళ్లకు 6, 7, 8వ తేదీ ఆన్లైన్ టోకెన్లు ఇస్తారు.

### శ్రీకాళహస్తీశ్వర అసోసియేషన్ వారు

# నిర్వహించిన కార్తీక వనభోజనాలు




శ్రీ కాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 20 : శ్రీకాళహస్తీశ్వర పరిరక్షణ సమితిపరిరక్షణ సమితి అధ్యక్షులు అట్ల పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో గురువారము సుఖ బ్రహ్మాస్త్రంలో వన మహోత్సవం జరిగింది .ఈ వనమోత్సవంలో అట్లా పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ గతంలో గతంలో మొదటగా నది ప్రక్షాళన చేసాము, తర్వాత దేవస్థానం వారు ముందుకు వచ్చి ప్రక్షాళన చేశారు. అలాగే దేవాలయంలో పని సమస్యలను పరిష్కారం దిశగాతీసుకెళ్లాము తిరుమలలో ఆర్టీసీ బస్సులపై నమో వెంకటేశాయ రాస్తారో అలాగే శ్రీకాళహస్తి బస్సు డిపోల పైన డిపో మేనేజర్ఈవో ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో అట్ల పురుషోత్తం గౌడ్,బి,వెంకయ్య ఈశ్వర్ స్వామి రమేష్ ,డాక్టర్ లక్ష్మీనారాయణ శంకర్, కొండుగోరుకృష్ణ ప్రసాద్,ఉదయగిరి మోహన్ గౌడ్ ,పి ఎం చంద్రగారు,త్యాగణం భక్తవత్సలు,వి సుబ్రహ్మణ్యం, జె,దుర్గాప్రసాద్,త్యాగనంశైలిజాగారు,బి రేణుకా దేవిగారు పరమేశ్వరయ్య ముని సుబ్బారెడ్డి, తదితరులు పరిరక్షణ సమితి సభ్యులు అందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి

# ఇబ్బందులు లేకుండా చూడాలి



పలమనేరు,పెన్ పవర్, నవంబరు 21,పలమనేరు పురపాలక సంఘం పరిధిలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి సూచించారు.బుధవారం మున్సిపల్ కార్యాలయం నందున్న నీలం సంజీవరెడ్డి సమావేశ హాల్ నందు మండల అధికారులతో సమీక్ష సమావేశం అర్బన్ స్పెషల్ ఆఫీసర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా ఆధ్వర్యంలో డాక్టర్ డి. రవీంద్ర నిర్వహించారు. పట్టణంలోని బీసీ,ఎస్సీ హాస్టల్ యొక్క అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్(ఏఎస్.డబ్ల్యూ ఓ)లతో సమీక్ష చేస్తూ హాస్టల్ యందు శానిటేషన్ సక్రమంగా ఉండునట్లు తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు విద్యతోపాటు యోగ, ధ్యానం ప్రతిరోజు చేయించాలని ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా భోజన మెనూ అమలు చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారితో సమీక్ష చేస్తూ మధ్యాహ్నం భోజన పథకమును సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచాలని ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని సూచించారు. పురపాలక సంఘం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సానటరి ఇన్స్పెక్టర్ తో సమీక్ష నిర్వహిస్తూ.. పట్టణము నందు శానిటేషన్ ను సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలని, ప్రతిరోజూ మంచినీటి సరఫరా చేయు వాటర్ ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ నీటిసరఫరా చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు సమర్థవంతంగా పనిచేసి మంచి పురోగతిని తీసుకురావాలని కోరారు.అనంతరం అర్బన్ స్పెషలాఫీసర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా డి రవీంద్ర లక్ష్మీ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలోని మున్సిపల్ ఈఎల్ఎస్ఆర్ ట్యాంకులను సందర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డివైఈఈ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్,ఎస్సై లోకేష్ రెడ్డి, ఐసిడిఎస్,సీడీపీఓఉమారాణి,ఏ.ఎస్,డబ్ల్యూ.ఓ, బిసి,ఎస్సీ హాస్టల్ వార్డెన్లు,సోమసుందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రాజేంద్రప్రసాద్, విద్యాశాఖాదికారి లీలారాణి,వైద్య అధికారులు మెప్మా సిబ్బంది,మెప్మా సీఎంఎం బాబా, శ్రీరాములు,అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడికకు 36 ఏళ్ళు



శ్రీకాళహస్తి, పెన్ పవర్,నవంబర్ 20 :ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో కందాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ పాల్గొన్నారు. కె.వి రమణ మాట్లాడుతూ ఏ దేశానికైనా బాలలే తరగని సంపద. అందుకే వారి రక్షణ, సంరక్షణ, ఆయా ప్రభుత్వాల బాధ్యత, కర్తవ్యం కూడా. వారు బాల్యం నుంచే సంపూర్ణంగా ఎదగాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలి. ఆ విధంగా ఉండేలా మన రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపొందించారు.హక్కులు పెద్దవారికే కాదు, బాలలకు కూడా వర్తిస్తాయి. బాలల సంపూర్ణ వికాసానికి అభివృద్ధికి అండగా నిలబడతామని, బాలల హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడతామని 'అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక యు.ఎన్.సి.ఆర్.సి (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ అఫ్ ది చైల్డ్) పేర్కొంది. దీని ప్రకారం అమ్మ కడుపులో ఉన్న శిశువు నుంచి 18 ఏళ్లలోపు వారందరూ బాలలే అని తీర్మానించింది. ఆ విధంగా 1959 లో ఐక్యరాజ్యసమితి బాలల హక్కులను ప్రకటించింది. 1989 నవంబరు 20న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 'బాలల హక్కుల ఒడంబడిక' పై అప్పట్లో 180 దేశాలు సంతకం చేశాయి. నవంబరు 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. భారత ప్రభుత్వం ఎన్నో చర్చోపచర్చల తరువాత 1992 డిసెంబరు 11న సంతకం చేసి వీటి అమలుకు ఎన్నో చట్టాలు, విధానాలు, పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలుకు కృషి చేస్తోంది. ఆ విధంగా యు.ఎన్.సి.ఆర్.సి కి నేటితో 36 ఏళ్ళు నిండాయి. ప్రపంచ బాలల జీవితాలను మార్చడంలోను వారి అభ్యున్నతికి 'యు.ఎన్.సి.ఆర్.సి' ఈ 36 ఏళ్ళలో చేసిన కృషి మరువలేనిది. అన్ని దేశాల ఆమోదం పొందిన ఏకైక తీర్మానం 'యు.ఎన్.సి.ఆర్.సి' అని చెప్పవచ్చు. బాలల హక్కులను నాలుగు రకాలుగా చెప్పుకోవచ్చు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చేందే హక్కు, భాగస్వామ్యపు హక్కు. అయితే ఈ 36 ఏళ్ళలో అవగాహన, ప్రచార లోపం వల్ల పలు చోట్ల నేటికీ బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 36 ఏళ్ళ ఒడంబడికను సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ఒడంబడికలో పేర్కొన్న అంశాల్లో ఇప్పటి వరకు మార్పేమీ లేదు. అలాగే ఫలాన తేదీలోగా ఒడంబడిక అంశాలను అమలు చేయాలని నిబంధన కూడా లేదు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియగా పేర్కొనాలి. కాని నేడు 36 ఏళ్ళ తరువాత ప్రపంచ బాలల స్థితిగతులలో, వారి ఆలోచనల్లో అనేక కొత్త మార్పులు, కూర్పులు, కొత్త సమస్యలు వచ్చి చేరాయి. వాతావరణంలో మార్పులు, పరిసరాలలో మార్పులు, వలసలు, సంఘర్షణలు, అనాదరణ- అన్యాయాలు, కుటుంబ కలహాలు, పేద-గొప్ప తారతమ్యాలు, సెల్ ఫోన్ల వాడకం సోషల్ మీడియా ప్రభావం వంటి అనేక సమస్యలతో ప్రపంచ బాలలు సతమతమవుతున్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనడంలోను, పరిష్కారం పొందడంలోను సరైన మార్గదర్శనం అవసరం. కొత్త కొత్త సమస్యలతో బాలల హక్కులకు విఘాతం ఏర్పడుతుంది. హక్కులు పరిరక్షించుకోవడం కోసం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఉప శమనం పొందే విధంగా ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత వహించాలి. స్నేహ పూర్వక సమాజంలో మాత్రమే ఇది సాధ్యం, జాతి, జాతీయత, వర్ణ, మత, భాష, స్త్రీ, పురుష, సాంస్కృతిక భేదం లేకుండా ప్రపంచ బాలలందరికి ఈ హక్కు చెందాలన్నది బాలల హక్కుల అంతర్జాతీయ మహా సభ ఉద్దేశం. 'నేటి బాలలే నేటి పౌరులు' కాబట్టి ఆ దిశగా నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ.వరప్రసాద్ ఇతర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ మనందరి బాధ్యత ఎంపీడీవో శ్రీకాళహస్తి పద్మజ






శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 20 :ఎర్రగుడిపాడు లో జరిగిన గ్రామసభలో శ్రీకాళహస్తి మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కాళహస్తి ఎంపీడీవో పద్మజ బాలల హక్కులు సంరక్షణ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు పెద్దలతో పెద్దలతో పాటు హక్కులున్నాయని వాటి సంరక్షణకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలలందరికీ జీవించే హక్కు రక్షణ పొందే హక్కు విద్యా హక్కు పాల్గొనే హక్కు ఆహారం ఆరోగ్యం పొందే హక్కు ఉన్నాయని వీటికి సంరక్షణకు ప్రభుత్వంతోపాటు ప్రగతి స్వచ్ఛంద సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో కృషి చేస్తున్నదని తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళ పూరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష ఉపాధ్యాయులు మణి చంద్ర మోహన్ బాబు జ్ఞాన ప్రసూన ప్రగతి స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్ రామచంద్ర గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని కుక్కల దాడికి బలైపోయిన ఆవుదూడ!

## కోళ్లను,దూడలను చంపి తింటున్న కుక్కలు



పలమనేరు,పెన్ పవర్,నవంబరు 20,ఆ రైతుకు ప్రధాన జీవనాదారం పాడి ఆవులు,వాటి ద్వారా పాలను అమ్మి వచ్చిన ఆదాయంతోనే పూర్తి కుటుంబాన్ని పోషించుకొంటూ వస్తున్నాడు.అయితే బుధవారం అటువంటి పాడి రైతుకు చెందిన ఆవుదూడపై పచ్చిరక్తం రుచి మరిగిన కుక్కలు చేసిన దాడికి వీపుపై గాయాలతో బాటు దూడ పొట్టలోని ప్రేగులు బయటకు వచ్చాయి. కుక్కల దాడిలో తీవ్రమైన వేదనకు గురైన దూడ రైతు కళ్ళముందే ప్రాణం వదిలింది. గంగవరం మండలం లోని పసుపత్తూరు పంచాయతీ మార్జెపల్లె గ్రామానికి చెందిన బాధిత పాడిరైతు కృష్ణ మాట్లాడుతూ.. గ్రామంలోని కోళ్లఫారాల నందు మృతి చెందిన కోళ్లను ఎక్కడ పడితే అక్కడ పడవేయడం కారణంగా కుక్కలు వాటిని తినడానికి బాగా మరిగాయి. ఈనేపథ్యంలో ఒంటరి దూడలను మరియు నాటు పెంపుడు కోళ్లను కూడా ప్రాణంతో ఉండగానే కుక్కలు పీక్కు తింటున్నాయని ఆవేదన చెందారు.తన పట్టుపురుగుల షెడ్డు వద్ద పెంచుకొంటున్న 40నాటు కోళ్లను,అలాగే నేటి దూడతో కలిపి రెండు సంవత్సరాల కాలంలో మొత్తం 5 ఆవుదూడలు మరియు వందలాది కోళ్లు కుక్కల దాడికి బలయ్యాయని అన్నారు .గ్రామంలో సుమారు వందకు పైగా ఉన్న కుక్కల వలన పాడి పశువులు,కోళ్లతో బాటు చివరకు మనుషుల ప్రాణాలకు సైతం గ్యారెంటీ లేకపోతొందని, ఇది తలుచుకుంటే మరి చిన్న పిల్లల పరిస్థితి ఏంటని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

వీధికుక్కల సమస్య పరిష్కారానికి పలు సార్లు పంచాయతీ కార్యదర్శితో బాటు మండల అభివృద్ధి అధికారికి విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.దీనిపై వెంటనే జిల్లా అధికారులు చొరవ తీసుకుని వీధికుక్కల సమస్య తీర్చాలని ఆయన కోరారు.

### మాదక ద్రవ్యాలకు

# యువత దూరంగా ఉండాలి

**నశా ముక్త్ భారత్ అభియాన్ పై ప్రతిజ్ఞ**



పలమనేరు,పెన్ పవర్, నవంబరు 20,యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న నశా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్.ఎమ్.బి.ఎ)లో భాగంగా పట్టణంలోని టి.కె.సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్)యూనిట్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కన్నయ్య చెట్టి,ప్రసాద్, శ్రీను మరియు ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రాం అధికారి తులసీరాం పాల్గొన్న ఈకార్యక్రమంలో విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పలువురు ప్రముఖులు ప్రసంగాలు చేశారు. వాలంటీర్లు మరియు విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తామని మరియు తమ స్నేహితులు,కుటుంబ సభ్యులలో కూడా ఈ విషయంపై అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారుకళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య చెట్టి మాట్లాడుతూ..యువత శక్తి దేశాభివృద్ధికి మూలం,మాదకద్రవ్యాల వ్యసనం నుండి యువతను రక్షించడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మార్పునకు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఏపీ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ నాయుడుపేట

# అసోసియేషన్ నూతన యూనిట్ నియామకం

నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 20 ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయుడుపేట తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని తిరుపతి జిల్లా అడ్డ హక్ కమిటీ చైర్మన్ పి సురేష్ బాబు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఎలక్షన్ అధికారి ఎస్ వి శ్రావణ్ కుమార్, అబ్జర్వర్ లలిత్ కుమార్ లు నాయుడుపేట యూనిట్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. నాయుడుపేట తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులుగా కె. ఆనందకుమార్, సెక్రటరీగా వి వి శ్రావణ్ కుమార్, ట్రెజరర్ గా కౌశిక్, ఉమెన్ జాయింట్ సెక్రటరీ గా మేరీ సుకన్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఆర్.కె మంజుల, ఇతర జాయింట్ సెక్రటరీలుగా సరిత,సంజీవయ్య బాలకోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లు గా రాజేష్,సయ్యద్ బాబు, అనిల్ కుమార్ లు ఎన్నికైనట్లు నాయుడుపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.ఆనంద్ కుమార్ తెలియజేశారు.

### 12 అజెండాలను ప్రవేశపెట్టాం

# చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 20.

బుచ్చి. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారి అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ఈ సాధారణ సమావేశంలో మొత్తం 12 అజెండాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ 12 అజెండాలను కౌన్సిలర్స్ అందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ గారు తెలియజేశారు... అదేవిధంగా మున్సిపాలిటీలో ఉండే డివైడర్ మీద ఎటువంటి ఫ్లెక్సీలు కట్టకూడదని, ఒకవేళ ఫ్లెక్సీలు కట్టాలనుకుంటే మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి చలానా కట్టాలని, అలా చలానా కట్టని నేపథ్యంలో డివైడర్ మీద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కమిషనర్ గారు భారీ జరిమానా విధిస్తారని , ఈ విషయాన్ని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉండే ప్రజలంతా కూడా అర్థం చేసుకోవాలని చైర్ పర్సన్ గారు తెలియజేశారు... కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి చేతుల మీదగా మలేదేవి కాలువ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫైర్ స్టేషన్ యొక్క భూమి పూజ, శిలాపలక ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందని తెలియజేశారు... దాదాపు 12 సంవత్సరాల క్రితమే ఈ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీకి ఫైర్ స్టేషన్ మంజూరు అయిందని, ఈ ఫైర్ స్టేషన్ గురించి ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో, ఆ ఫైర్ స్టేషన్ అధికారులు మన వద్దకు వచ్చి, ఆ ఫైర్ స్టేషన్ యొక్క టైం అయిపోతుందని, అది మళ్ళీ వెనక్కి వెళ్ళిపోతుందని చెప్పడం జరిగిందని, వారు చెప్పిన వెంటనే ఈ సమస్యను ఎంపీ గారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే గారు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి దృష్టికి తీసుకెళ్లామని, వారు వెంటనే స్పందించి ఫైర్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, ఈ ఫైర్ స్టేషన్ మళ్లీ వెనక్కి పోనీయకుండా, ఫైర్ స్టేషన్ యొక్క పనులు వెంటనే ప్రారంభించాలని తెలియజేశారు... ఫైర్ స్టేషన్ యొక్క నిర్మాణం కొరకు ఈ డంపింగ్ యార్డ్ లో ఉన్నటువంటి చెత్తను పక్కకు తొలగించేందుకు తమ సొంత నిధులతో, జెసిబిలను పెట్టించి ఆ డంపింగ్ యార్డ్ లో ఉండేటటువంటి చెత్తను కూడా తొలగించడం జరిగిందని, దీనికి ఎంపీ గారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే గారు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి , ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశానని చైర్పర్సన్ గా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.....

# ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో కంపెన్షనర్ల సమస్య తక్షణమే పరిష్కరించాలి: ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి

## కేంద్ర ఆర్థిక శాఖా మంత్రికి లేఖ.

తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 20:రిటైర్ అయిన రైల్వే, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ అనేది అత్యంత కీలకమైన అంశమని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తిరుపతి సిఆర్ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి ఎంపీ గురుమూర్తికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్లను బాధిస్తున్న ముఖ్య సమస్యల గూర్చి ఆయనకి వివరిస్తూ, ముఖ్యంగా 2026 సంవత్సరానికి ముందు పదవీ విరమణ చేసిన వారిని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లో చేర్చకపోవడంతో వస్తున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చేయాలని ఎంపీని కోరారు. ఇక ఈ అంశంపై వెంటనే స్పందించిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కి లేఖ రాశారు. ఎంపీ లేఖలో పేర్కొన్న ముఖ్యాంశాలు పరిశీలిస్తే దేశ సేవ కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన సుమారు 69 లక్షల మంది పెన్షనర్లు ఇప్పుడు పెన్షన్ రివిజన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయం, వైద్య ఖర్చుల దృష్ట్యా, పెన్షన్ రివిజన్ లేకపోవడం వీరికి తీవ్ర ఆర్థిక భారంగా మారిందని, వీరి నిజమైన హక్కైన పెన్షన్ రివిజన్ను 8వ వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లో చేర్చడం అత్యవసరమని ఎంపీ తన లేఖలో కేంద్ర మంత్రిని కోరారు. వృద్ధాప్యంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, భద్రత, ఆర్థిక స్థిరత్వం కల్పించడం ప్రభుత్వ బాధ్యతని గుర్తు చేశారు. పెన్షనర్లకు న్యాయం జరిగేలా ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.దాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ పాల్గొన్నారు. కె.వి రమణ మాట్లాడుతూ ఏ దేశానికైనా బాలలే తరగని సంపద. అందుకే వారి రక్షణ, సంరక్షణ, ఆయా ప్రభుత్వాల బాధ్యత, కర్తవ్యం కూడా. వారు బాల్యం నుంచే సంపూర్ణంగా ఎదగాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలి. ఆ విధంగా ఉండేలా మన రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపొందించారు.హక్కులు పెద్దవారికే కాదు, బాలలకు కూడా వర్తిస్తాయి. బాలల సంపూర్ణ వికాసానికి అభివృద్ధికి



అండగా నిలబడతామని, బాలల హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడతామని 'అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక యు.ఎన్.సి.ఆర్.సి (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ అఫ్ ది చైల్డ్) పేర్కొంది. దీని ప్రకారం అమ్మ కడుపులో ఉన్న శిశువు నుంచి 18 ఏళ్లలోపు వారందరూ బాలలే అని తీర్మానించింది. ఆ విధంగా 1959 లో ఐక్యరాజ్యసమితి బాలల హక్కులను ప్రకటించింది. 1989 నవంబరు 20న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 'బాలల హక్కుల ఒడంబడిక' పై అప్పట్లో 180 దేశాలు సంతకం చేశాయి. నవంబరు 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. భారత ప్రభుత్వం ఎన్నో చర్చోపచర్చల తరువాత 1992 డిసెంబరు 11న సంతకం చేసి వీటి అమలుకు ఎన్నో చట్టాలు, విధానాలు, పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలుకు కృషి చేస్తోంది. ఆ విధంగా యు.ఎన్.సి.ఆర్.సి కి నేటితో 36 ఏళ్ళు నిండాయి. ప్రపంచ బాలల జీవితాలను మార్చడంలోను వారి అభ్యున్నతికి 'యు.ఎన్.సి.ఆర్.సి' ఈ 36 ఏళ్ళలో చేసిన కృషి మరువలేనిది. అన్ని దేశాల ఆమోదం పొందిన ఏకైక తీర్మానం 'యు.ఎన్.సి.ఆర్.సి' అని చెప్పవచ్చు. బాలల హక్కులను నాలుగు రకాలుగా చెప్పుకోవచ్చు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చేందే హక్కు, భాగస్వామ్యపు హక్కు. అయితే ఈ 36 ఏళ్ళలో అవగాహన, ప్రచార లోపం వల్ల పలు చోట్ల నేటికీ బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 36 ఏళ్ళ ఒడంబడికను సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ఒడంబడికలో పేర్కొన్న అంశాల్లో ఇప్పటి వరకు మార్పేమీ లేదు. అలాగే ఫలాన తేదీలోగా ఒడంబడిక అంశాలను అమలు చేయాలని నిబంధన కూడా లేదు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియగా పేర్కొనాలి. కాని నేడు 36 ఏళ్ళ తరువాత ప్రపంచ బాలల స్థితిగతులలో, వారి ఆలోచనల్లో అనేక కొత్త మార్పులు, కూర్పులు, కొత్త సమస్యలు వచ్చి చేరాయి. వాతావరణంలో మార్పులు, పరిసరాలలో మార్పులు, వలసలు, సంఘర్షణలు, అనాదరణ- అన్యాయాలు, కుటుంబ కలహాలు, పేద-గొప్ప తారతమ్యాలు, సెల్ ఫోన్ల వాడకం సోషల్ మీడియా ప్రభావం వంటి అనేక సమస్యలతో ప్రపంచ బాలలు సతమతమవుతున్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనడంలోను, పరిష్కారం పొందడంలోను సరైన మార్గదర్శనం అవసరం. కొత్త కొత్త సమస్యలతో బాలల హక్కులకు విఘాతం ఏర్పడుతుంది. హక్కులు పరిరక్షించుకోవడం కోసం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఉప శమనం పొందే విధంగా ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత వహించాలి. స్నేహ పూర్వక సమాజంలో మాత్రమే ఇది సాధ్యం, జాతి, జాతీయత, వర్ణ, మత, భాష, స్త్రీ, పురుష, సాంస్కృతిక భేదం లేకుండా ప్రపంచ బాలలందరికి ఈ హక్కు చెందాలన్నది బాలల హక్కుల అంతర్జాతీయ మహా సభ ఉద్దేశం. 'నేటి బాలలే నేటి పౌరులు' కాబట్టి ఆ దిశగా నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ.వరప్రసాద్ ఇతర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు

# హ్యాపినెస్ట్ హెూమ్ మళ్లీ ప్రారంభం

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదేళ్లపాటు నిలిచిపోయిన మెగా రెసిడెన్షియల్ ప్రాజెక్టు "హ్యాపీనెస్ట్"కు ముందడుగు పడింది. రాజధాని నిర్మాణంపై కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే చూపిస్తున్న ప్రత్యేకశ్రద్ధతో ఈ పనులు ఊపందుకోనున్నాయి. సీఆర్డీఏ అధికారులు ఇచ్చిన తాజా వివరాల ప్రకారం, ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలు వచ్చే సంవత్సరం జనవరి నుంచి జెట్ స్పీడ్‌లో ప్రారంభం కానున్నాయి. ఇప్పటికేఅక్టోబర్ 2025 నాటికే పైల్ ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయి, మెయిన్ స్ట్రక్చర్ నిర్మాణానికి పునాదులు పడ్డాయి.హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు చరిత్రను పరిశీలిస్తే, 2017–18 కాలంలో ప్రకటించారు. అప్పట్లో మధ్యతరగతిప్రజలకు అత్యంత అద్భుతమైన అవకాశం కావడంతో, ఈ ఫ్లాట్లు "హాట్ కేకుల్లా" అమ్ముడుపోయాయి. భారీగా దరఖాస్తుదారులు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కూడా ఈ ఫ్లాట్లను సొంతం చేసుకోవడానికిఉత్సాహపడ్డారు. అయితే, 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని స్థితిపై అనిశ్చితి నెలకొనడంతో ప్రాజెక్టు పూర్తిగా నిలిచిపోయింది. నాటి ప్రభుత్వం దరఖాస్తుదారుల సొమ్ము తిరిగి

ఇచ్చేయాలని నిర్ణయం తీసుకుంది.కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ మొదలు2024 నవంబర్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు పునరుజ్జీవనం పోసుకుంది. పాత ప్రాజెక్టును కొనసాగించాలని నిర్ణయం తీసుకున్న సీఆర్డీఏ... ఎన్‌సీసీ సంస్థకు నిర్మాణబాధ్యతలు అప్పగించింది. దీంతో దరఖాస్తుదారుల ఆశలు మళ్లీ చిగురించాయి.ప్రాజెక్టు పరిధి: వివరాలు ఏంటి?హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు దాదాపు 15 ఎకరాల (14.46 ఎకరాలు) విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. ఇది సుమారు ?930 కోట్ల నుంచి ?985 కోట్ల అంచనా వ్యయంతో కూడిన నిర్మాణం.్ల మొత్తం టవర్లు: 12 టవర్లు.్ల అంతస్తులు: ప్రతి టవర్‌లో జీం18 అంతస్తులు (గ్రౌండ్ ఫ్లోర్ ం 18 ఎత్తువైన అంతస్తులు). కొన్ని చోట్ల జీం19 అంతస్తులుగా కూడా ఉన్నాయి.్ల మొత్తం ఫ్లాట్లు: 1,200 ఫ్లాట్లు.ఫ్లాట్‌ల రకాలు: సింగిల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు అందుబాటులో ఉన్నాయి. వివిధ బడ్జెట్‌లలో అందుబాటులో ధరలుఈ ప్రాజెక్టు విభిన్న బడ్జెట్‌ల వ్యక్తులకోసం ఏర్పాటు చేశారు. ధరల వివరాలను సీఆర్డీఏ స్పష్టం చేసింది:ఫ్లాట్ రకం ధర రేంజ్ నిర్మాణ వివరాలుసింగిల్ బెడ్‌రూమ్ రూ.60 లక్షలు నుంచి నిర్ణయించాల్సి ఉందిడబుల్ బెడ్‌రూమ్ రూ.80 లక్షలు నుంచి రూ.1 కోటీ వరకు నిర్ణయించాల్సి ఉందిట్రిపుల్ బెడ్‌రూమ్ రూ.1 కోటీ నుంచి రూ.1.30 కోటీ వరకు చదరపు అడుగుకు రూ.4,751 చొప్పున ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లను చదరపు అడుగుకు రూ.4,751 చొప్పున విక్రయిస్తున్నారు. అమరావతి వంటి ప్రీమియం లొకేషన్‌లో, అందునా రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలో, ఈ ధరలు స్థిరమైన నివాసాన్నిఅందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. నిర్మాణ కార్యక్రమాలు కేవలం నివాసాలకే పరిమితం కాలేదు. వచ్చే సంవత్సరం మార్చి నాటికి సెక్రెటేరియట్, మంత్రుల కేబిన్‌లు, విభాగ కార్యాలయాలు పూర్తి

**చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించారు.**

ఐఎస్ సీనియర్ అధికారుల టవర్‌లు వేగంగా నిర్మిస్తున్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్యాంపు కార్యాలయాలు దాదాపు పూర్తయ్యాయి.

జడ్జీ రెసిడెన్సెస్ కూడా పూర్తి కావస్తున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల తరలింపుతో, అమరావతిలో వెంటనే నివాసాల అవసరం పెరగడం ఖాయం. సరిగ్గా ఈ సమయంలోనే 1,200 హ్యాపీనెస్ట్ ఫ్లాట్‌ల నిర్మాణం "జెట్ స్పీడ్"లో పూర్తి చేసి అందించాలనిప్రభుత్వం చూస్తోంది.

# వాసిరెడ్డికి దారేదీ... మూసుకుపోయిన దారులు

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

వైసీపీ నుంచి రాజీనామా చేసిన వారిని పార్టీలోకి తీసుకోవడానికి టీడీపీ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే మాజీ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. అయితేఆమె ఇప్పటి వరకూ ఏ పార్టీలోనూ చేరలేదు. త్వరలో టీడీపీలో చేరబోతున్నట్లు వెంటనే ప్రకటించారు. గత ఏడాది డిసెంబరు నెలలో ఆమె రాజీనామా చేసినప్పటికీ ఇంత వరకూ టీడీపీలో వాసిరెడ్డి పద్మ టీడీపీలోచేరలేదు. డిసెంబరు నెలాఖరులోనే చేరాల్సిన వాసిరెడ్డి పద్మ టీడీపీ లో చేరలేకపోయారు. అయితే వాసిరెడ్డి పద్మ చేరికకు టీడీపీ నేతలు అభ్యంతరం పెద్దయెత్తున చెప్పారని తెలిసింది. వాసిరెడ్డి పద్మ మాటకారి. మంచిసబ్జెక్టు ఉన్న నేతగా పేరు. ప్రజారాజ్యం నుంచి ఆమె పార్టీకి అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ప్రజారాజ్యంలోనూ ఎక్కువ రోజులు ఉండలేదు. తర్వాత ఆమె వైసీపీలో చేరి తన అదృష్టాన్నిపరీక్షించుకోవాలనుకున్నారు. కానీ వైఎస్ జగన్ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ పదవి వరకే వాసిరెడ్డిని పరిమితం చేశారు. తనకు జగన్ అన్యాయం చేశారని, జగన్ తనకు చాలా బాకీ ఉన్నారని వాసిరెడ్డి పద్మ మీడియాతోపదే పదే చెబుతున్నారు. తాను పదిహేనేళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వలేదని వాసిరెడ్డి పద్మ వాదన. అందుకే తనకు వైసీపీ లో ఎదుగుదల లేదని భావించి తాను పార్టీకి

రాజీనామా చేసి బయటకు వచ్చానని చెబుతున్నారు. జగన్ తనకు రాజకీయంగా అన్యాయం చేశారని వాసిరెడ్డి పద్మ అంటున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం కేబినెట్ హెూదా ఇచ్చినా ఆమెకు అంతకు మించినపదవి కావాలంటే ఎలా? అని వేచి ఉండాలి కదా? అని అంటున్నారు.. కాపు సామాజికవర్గానికి చెందిన వాసిరెడ్డి పద్మ తొలుత జనసేనలో చేరాలనుకున్నారు. అయితే అప్పటికే జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేనిఉదయభాను జనసేనలో చేరతారన్న ప్రచారంతో వాసిరెడ్డి పద్మ ఆ ఆలోచనను మానుకున్నారు. సామినేని జనసేనలో చేరడమే కాదు కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడయ్యారు. దీంతో ఆమె జనసేనలో చేరే ఛాన్స్ లేదు.అందువల్లనే ఆమె టీడీపీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేనిచిన్నిని కలిసి ఆయన ద్వారా పార్టీలో చేరాలని వాసిరెడ్డి భావించారు. మూడు సార్లు కేశినేని చిన్నితోవాసిరెడ్డి పద్మ సమావేశమయ్యారు. కేశినేని చిన్ని కూడా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో మాట్లాడివర్క్ అవుట్ కాలేదని తెలిసింది. మొత్తం మీద వాసిరెడ్డి పద్మ దాదాపు ఏడాదిన్నర కాలంగారాజకీయంగా దూరంగానే ఉంటున్నారు. మరి ఏ పార్టీ కూడా దరిదాపుల్లో చేర్చుకోదేమోనన్న ఆందోళన ఆమెలో కనపడుతుంది

# టిప్పర్ ఢీకొని మహిళ మృతి



**సత్తెనపల్లి:పెన్ పవర్:** సత్తెనపల్లి పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొనడంతో కొటపాటి కృష్ణకుమారి (55) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారనిస్థానికులు తెలిపారు. మృతురాలు సత్తెనపల్లికి చెందిన కృష్ణకుమారిగా పోలీసులు గుర్తించారు. అనంతరం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న మావోయిస్టు మృతదేహాల పోస్టుమార్టెం

**రంపచోడవరం: పెన్ పవర్:**రంపచోడవరం ఆసుపత్రిలో మావోయిస్టు మృతదేహాల పోస్టుమార్టం బుధవారం ఉదయం కుడా కొనసాగింది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ రంపచోడవరం చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. బుధవారం హిడ్మా , రాజక్క మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. మృతదేహాలను పోలీసులు బంధువులకు అప్పగించారు.భారీ బందోబస్తు మధ్య చత్తీస్గడ్ తరలించారు. గురువారం మిగిలిన 11 మందికి మావోయిస్టు మృతదేహాలకు కొనసాగింది. మృతదేహాల బంధువుల నుంచి డిఎన్ఏ శాంపిల్స్ సేకరించారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదా

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



ఆంధ్రప్రదేశ్ లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం మరోసారి తెరపైకి వస్తోంది. ఎన్ని వేల కోట్లు తెచ్చి పోసినా లాభాలు రాకుండా తెల్లఏనుగులా మారితే ఎంత కాలం అని భరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగావ్యాఖ్యానించడం చర్చనీయాంశమవుతోంది. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ముగింపు సమయంలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, ప్లాంట్‌ను 'వైట్ ఎలిఫెంట్' అని, ఉద్యోగులు 'ఇంట్లో కూర్చొని జీతాలుతీసుకుంటున్నారు' అని విమర్శించారు. "ప్రభుత్వం ఎప్పటికీ డబ్బు ఇస్తుందా? ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాలు తెచ్చి, ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయాలి" అని అన్నారు. ఈ మాటలు ప్రైవేటీకరణకు ముందస్తు

సంకేతమా అనే చర్చకు కారణమయ్యాయి.వైజాగ్ స్టీల్ ప్లాంట్ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల్లో మునిగిపోయింది. 2024లో రూ.4,000 కోట్లు నష్టం వచ్చింది. కేంద్రం ఫిబ్రవరి 2025లో రూ.11,440 కోట్లప్యాకేజీ ప్రకటించింది. ప్రైవేటీకరణ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి ఆపేసింది. కేంద్రం రఇచ్చన ప్యాకేజీతో ప్లాంట్ బతికిందని ఇక ప్రైవేటీకరణ లే లేనట్లేనన్నారు. కానీ ఆ తర్వాత కూడా స్టీల్ ప్లాంట్ పరిస్థితిమెరుగుపడలేదు. ఉద్యోగులు పని చేయడం లేదన్న నివేదికలు ఉండటంతోనే చంద్రబాబు ఇలా వ్యాఖ్యానించారని చెబుతున్నారు. ఆ అనుమానాలను నిజం చేస్తూ.. ఉత్పత్తి ఆధారితంగా జీతాలు చెల్లిస్తామన్న

ఉత్తర్వులు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జారీ చేసింది. నవంబర్ జీతాలు ప్రొడక్షన్ టార్గెట్‌లకు లింక్ చేశారు. ఇది ఉద్యోగుల్లో భయాన్ని మరింత పెంచింది.చంద్రబాబు ప్లాంట్‌ను ప్రొఫెషనల్‌గా నడపాలని కోరుతున్నారు.ఉద్యోగులు కష్టపడాలని చెప్పడం మేనేజ్‌మెంట్ సంస్కరణలకు సంకేతం అనుకోవచ్చు. కేంద్ర ప్యాకేజీతో ప్రైవేటీకరణ ఆగిపోయింది కానీ.. ఎలా ఎప్పటికీ గాడిన పడకుండా.. నష్టాలు వస్తూంటే..ఎప్పటికప్పుడు నిధఉలుతెచ్చి పూడుస్తారని అర్థం కాదని చంద్రబాబు నేరుగా చెబుతున్నారు. ప్రైవేటు కంపెనీలు పెద్ద ఎత్తున లాభాలు సంపాదిస్తూంటే అన్ని వనరులు ఉండి కూడా ఎందుకు స్టీల్ ప్లాంట్ కు లాభాలు రావడం లేదని చంద్రబాబుప్రశ్నిస్తున్నారు. అయితే చంద్రబాబు మాటల్ని విపక్షాలు, యూనియన్లు దీన్ని 'ప్రైవేటీకరణకు మార్గం'గా చూస్తున్నాయి. ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ లేకపోవడం వల్లే నష్టాలు వస్తున్నాయని వారంటున్నారు. వాలంటరీ

రిటైర్మెంట్ స్కీమ్ ఉద్యోగులను తొలగించాలనే ప్లాన్ కూడా చేస్తున్నారని ఉద్యోగ సంఘాలు అనుమానిస్తున్నాయి. ప్లాంట్ లాభాల్లోకి వస్తే మాత్రమే ప్రైవేటీకరణ ఆగుతుందన్నట్లుగా చంద్రబాబు మాటలు ఉన్నాయి. అదేపనిగా నష్టాలు వస్తూంటే.. కేంద్రం కూడా నిధులు ఇవ్వదు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ లక్షన్నర కోట్లతో ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వస్తోంది. ఆ కంపెనీ పూర్తి స్థాయి ప్రైవేటు కంపెనీ. ఆ కంపెనీ వస్తే విశాఖస్టీల్ ప్లాంట్ కు మరిన్ని సమస్యలు వస్తాయని భావిస్తున్నారు. ఆ కంపెనీ కోసం స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేస్తారన్న అనుమానాలు కొంత మంది లో వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉద్యోగులు కష్టపడి పనిచేసి లాభాల్లోకి తీసుకు వస్తే.. అప్పుడు ఏమీ చేయలేరని అంటున్నారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలంటే అది ఉద్యోగుల్లో చేతుల్లోనే ఉందంటున్నారు.

# పరకామణి కేసు టార్గెట్ కరణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డేనా

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



రెండు కీలక కేసులు. వాటి చుట్టే రచ్చ. తిరుమల శ్రీవారి కొండంత రాజకీయం. అటు పరకామణి చోరీ కేసు..ఇటు కల్తీ నెయ్యి ఇష్యూ..రెండూ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఎన్నికలకు ముందు పరకామణి వివాదంరచ్చకెక్కితే..ఎలక్షన్ అయిపోయాక కల్తీ నెయ్యి ఎపిసోడ్ కాక రేపుతూ వస్తోంది. ఫైనల్‌గా రెండు కీలక కేసుల్లో దర్యాప్తు నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంటోంది. పరకామణి చోరీ కేసు జఠిలం అవుతోందా? కల్తీ నెయ్యి కేసు లాస్ట్‌స్టేజ్‌లో ఉందా? ఈ రెండు కేసుల్లో ఆ ఇద్దరే టార్గెట్టా?రెండు కీలక కేసుల చుట్టూ కొండంత వివాదం అవుతోంది. అసలే కోట్లాది మంది భక్తులు విశ్వసించే తిరుమల శ్రీవారికి సంబంధించిన ఇష్యూస్. ఒకటి పరకామణి చోరీ

కేసు. రెండోది కల్తీ నెయ్యి ఘటన. పరకామణి చోరీ కేసు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పెద్ద వివాదం అయింది. అప్పట్లో అది సెటిల్ అయినా లేటెస్ట్‌గా మూడు నెలల నుంచి పెద్ద చర్చగా కొనసాగుతోంది. పరకామణిచోరీ చేసిన వ్యక్తి ఆస్తుల జప్తు..అతని ఆస్తులపై ఏసీబీ దర్యాప్తు ఇలా రోజుకో డెవలప్‌మెంట్ జరుగుతుండగానే..సాక్షి సీఐ సతీష్ మృతి చెందడంతో కేసు కొత్త టర్న్ తీసుకున్నట్లు అఅటు సతీష్‌ది ఆత్మహత్య అనివైసీపీ..హత్య అని టీడీపీ డైలాగ్ వార్‌కు దిగుతున్నాయి. టీడీపీ ఓ అడుగు ముందుకేసి వైసీపీ నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డే..సతీష్‌ను చంపించారని కూడా ఆరోపిస్తోంది. ఇంకా పోలీస్ దర్యాప్తు

కొనసాగుతుండగానే..సతీష్ డెత్ మిస్టరీ చుట్టూ రాజకీయం రంకెల్లు వేస్తోంది.మరోవైపు పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణకు హాజరయ్యేందుకు వెళ్తుండగా సీఐ సతీష్ కుమార్అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో..ఈ కేసులో నిందితుడు రవికుమార్‌తో పాటు సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణి చోరీ కేసు విచారణ ముగిసే వరకు సాక్ష్యులకు ప్రొటెక్షన్ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చింది న్యాయస్థానం. అయితే వైసీపీ నేత భూమన కరుణాకరెడ్డి టార్గెట్‌గానే పరకామణి కేసు కొనసాగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి..టీటీడీపనితీరు బాలేదంటూ పదేపదే మీడియా ముందు వాలిపోతూ ఆరోపణలు, విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే గోశాల, విష్ణుమూర్తి విగ్రహం ఇష్యూలో భూమన టీటీడీపై సీరియస్ అలిగేషన్స్ చేశారు. ఆ తర్వాతఆయనపై కేసులు, నోటీసులు, విచారణ అంటూ హడావుడి నడిచింది.అయితే భూమన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే పరకామణి కేసును ప్రైవేటు సెటిల్‌మెంట్ చేశారని..నిందితుడు రవికుమార్ ఆస్తుల విషయంలో ఏదో

గోల్‌మాల్ ఉందన్న ఆరోపణలు వ్యక్తం చేస్తోంది టీడీపీ. ఈ క్రమంలోనే సతీష్‌ది ఆత్మహత్య అంటూ భూమన చేసిన వ్యాఖ్యలను కూడా టీడీపీ అస్త్రంగా వాడుకుంటుంది. సతీష్‌ది హత్యా? ఆత్మహత్యా? లేక ఆకస్మికమరణమా అని పోలీసులు తేల్చకముందే ఆత్మహత్య అని భూమన ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నిస్తోంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా పరకామణి కేసుపై రియాక్ట్ అయ్యారు. పరకామణి కేసునునిష్పక్షపాతంగా విచారించాలని ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై కూడా ఇప్పటికీ తీవ్ర దుమారం నడుస్తూనే ఉంది. గత ఎన్నికల తర్వాతవెలుగులోకి వచ్చిన కల్తీ నెయ్యి కేసు ఇప్పటికీ కాక రేపుతోంది. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ అప్పన్న అరెస్ట్ అయ్యాడు. ఆయనను కస్టడీకి తీసుకుని సిట్ విచారించింది. వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది?తిరుమల వ్యవహారాలతో మీకేం పని? అంటూ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అప్పన్న బ్యాంకు ఖాతాలో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించినట్లు టాక్.తిరుమలకు నెయ్యి సప్లై..ఆర్డర్స్..వాటితో వైవీసుబ్బారెడ్డికి ఏమైనా ప్రమేయం ఉందా అని కూపీ లాగారాట. ఇక ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డిని సిట్ విచారించింది. ఈ క్రమంలోనే వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లువైవీ.. అధికారులకు ఇన్ఫామ్ చేయడంతో..సిట్ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన ఇంటికే వెళ్లి విచారించాలని నిర్ణయించారు. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి ఏం చెప్పబోతున్నారు? ఆయన పీఏ చెప్పిన

విషయాలపై సిట్ ఎలాంటి ప్రశ్నలు వేయనుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని తేలితే మాత్రం ఈ కేసులో సంచలనాలు పక్కా. కల్తీ నెయ్యి వివాదంపై ఇప్పటికే కూటమి, వైసీపీమధ్య మాటల యుద్ధం సాగుతోంది.అయితే అటు పరకామణి కేసులో భూమన..ఇటు కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డి అలిగేషన్స్ ఎదుర్కొంటుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. పైగా ఈ ఇద్దరు నేతలు వైసీపీఅధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. ఈ ఇద్దరిని కార్నర్ చేసి..జగన్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కూటమి స్కెచ్ వేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. పరకామణి కేసు..ఇటు

కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో రాబోయే రోజుల్లో ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయో చూడాలి.

# కామ్ గా మారిన గీత...

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

వైసీపీ నేత వంగా గీత ఎందుకో యాక్టివ్ గా లేరు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వంగా గీత ఇప్పుడు రాజకీయంగా కామ్ అయిపోయారు. గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి

పాలయ్యారు. అక్కడ పవన్ కల్యాణ్ బరిలో ఉండటంతో వంగా గీతను పిఠాపురం ప్రజలు ఆదరించలేదు. నాడు ముఖ్యమంత్రి హెూదాలో జగన్ తాము అధికారంలోకి వస్తే వంగా గీతను ఉప ముఖ్యమంత్రి పదవిని కూడాచేస్తానని హామీ ఇచ్చినా వర్క్ అవుట్ కాలేదు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వంగా గీత పెద్దగా కనిపించడం లేదు. అప్పడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా పూర్తిస్థాయిలో యాక్టివ్ గా లేరన్నదివాస్తవం. 2019 ఎన్నికల్లో వంగా గీత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళ్లు బాగానే ఉన్నారు. అయితే ఆమెకు పార్లమెంటు కంటే శాసనసభలోకిప్రవేశించాలన్న మక్కువే ఎక్కువ ఉంది. జగన్ కూడా పిఠాపురం నియోజకవర్గం కేటాయించడంతో పవన్ కల్యాణ్ తో హెూరా హెూరీ పోరాడారు. కానీ అవతల ఉన్నది పవన్ కల్యాణ్ కావడం, ఆయనఅభిమానులు, సామాజికవర్గం ఓటర్లు పవన్ కు పక్కాగా ఓటేయడంతో వంగా గీత దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇక పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. ఆయన వచ్చే ప్రతిఎన్నికల్లోనూ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతారు.. పవన్ కల్యాణ్ పై పోటీ చేసి గెలుపొందడం కష్టమేనని భావిస్తున్న వంగా గీత తనకు వేరే నియోజకవర్గాన్ని అప్పగిస్తే బాగుంటుందన్నఅభిప్రాయంలో

ఉన్నట్లుకనపడుతుంది. ఇక్కడ మళ్లీ పవన్ పై పోటీ చేసినా గెలుపు అనేది చాలా వరకూ కష్టమే కావడంతో ఆమె మరొక నియోజకవర్గానికి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. కానీ జగన్ నుంచి ఇప్పటి వరకూ దీనిపై క్లారిటీ

రాకపోవడంతో వంగా గీత యాక్టివ్ గా లేరంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి తాను తప్పు చేశానా? అన్న అంతర్మథనంలో వంగా గీత ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత

పిఠాపురంలోనూ పెద్దగా యాక్టివ్ గా లేకపోవడానికి ఇదే ప్రధాన కారణమని చెబుతున్నారు.

# పాకిస్తాన్ క్రికెటర్‌తో హర్భజన్ సింగ్ షేక్ హ్యాండ్.. నెటిజన్స్ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ విమర్శలకు గురవుతున్నాడు. పాకిస్తాన్ క్రికెటర్ షానవాజ్ దహానీతో షేక్ హ్యాండ్ ఇవ్వడమే ఇందుకు కారణం. హర్భజన్ ప్రస్తుతం అబుదాబి T10 లీగ్‌లో ఆస్పిన్ స్టాలియన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. చివరి ఓవర్‌లో ఆస్పిన్ స్టాలియన్స్ కు ఎనిమిది పరుగులు అవసరం. ఈ దశలో పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ దహానీ అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టు నార్తర్న్ వారియర్స్ కు విజయాన్ని అందించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత హర్భజన్ సింగ్ పాకిస్తాన్ క్రికెటర్ దహానీతో షేక్ హ్యాండ్ ఇచ్చిన వీడియో వైరల్ అవుతోంది. 2025 ఆసియా కప్ క్రికెట్ లో భారత ప్లేయర్స్ పాకిస్థాన్ జట్టుకు షేక్ హ్యాండ్ ఇవ్వని సంగతి తెలిసిందే. మూడు మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క మ్యాచ్ లో కూడా షేక్ హ్యాండ్ ఇవ్వకుండా పాకిస్థాన్ ను దూరం పెట్టారు. ఆ తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు కూడా మెన్స్ నే ఫాలో అయింది. భారత్ వేదికగా జరిగిన వరల్డ్ కప్ లో పాకిస్థాన్ మహిళలకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అయితే హర్భజన్ మాత్రం షేక్ హ్యాండ్ ఇవ్వడంతో నెటిజన్స్ ఈ సీనియర్ ప్లేయర్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ ఫైనల్‌లో భారత లెజెండ్స్.. పాకిస్తాన్ లెజెండ్స్‌తో మ్యాచ్ ఆడడానికి నిరాకరించింది. ఈ టీంలో హర్భజన్ కూడా ఉన్నాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. ఆస్పిన్ స్టాలియన్స్ పై నార్తర్న్ వారియర్స్ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన నార్తర్న్ వారియర్స్ నిర్ణీత 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఆస్పిన్ స్టాలియన్స్ 10 ఓవర్లలో 110 పరుగులు చేసి ఓడిపోయింది. చివరి ఓవర్ వరకు మ్యాచ్ ఆస్పిన్ స్టాలియన్స్ చేతిలోనే ఉంది. అయితే చివరి ఓవర్లో దహానీ.. హర్భజన్ సింగ్ వికెట్ తో సహా మూడు వికెట్లు పడగొట్టి వారియర్స్ కు విజయాన్ని అందించాడు. దహానీకి (2/10)కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# ఐపీఎల్ వేలం ఆపేయండి: వేలం, లీగ్ మార్పుపై రాబిన్ ఊతప్ప కీలక సూచనలు

- ఐపీఎల్‌లో వేలం ప్రక్రియను తొలగించాలన్న రాబిన్ ఊతప్ప
- ఏడాది పొడవునా ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి వీలు కల్పించాలన్న ఊతప్ప
- రెండున్నర నెలల లీగ్ నుంచి ఆరు నెలల లీగ్‌గా మార్చాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ వేలంపై మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌ను ఆరు నెలల లీగ్‌గా మార్చాలని ఆయన సూచించాడు. మారుతున్న కాలానుగుణంగా మార్పులు చేయాలని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో వేలం ప్రక్రియను తొలగించి, ఏడాది పొడవునా ఆటగాళ్లను కొనుగోలు చేసుకోవడానికి వీలు కల్పించి, డ్రాఫ్ట్ సిస్టమ్‌కు మార్చాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌ను రెండున్నర నెలల లీగ్ నుంచి ఆరు నెలల లీగ్‌గా మార్చాలని సూచించాడు.ఐపీఎల్‌ను స్టార్టప్ దశకు మించి తీసుకు వెళ్లడం లేదని ఆయన వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ ప్రపంచంలోనే అగ్రగామి క్రికెట్ లీగ్ అని, మారుతున్న కాలానికి తగినట్లుగా ఆలోచనలు చేయాలని అన్నాడు. వేలం ప్రక్రియను నిలిపివేసి, సంవత్సరం పొడవునా ట్రేడ్ విండోను తెరిచి ఉంచాలని సూచించాడు. వేలం పద్ధతిని పక్కన పెట్టి డ్రాఫ్ట్ సిస్టమ్‌ను తీసుకు రావాలని అన్నాడు. తాను ఐపీఎల్ ఆడుతున్నప్పటి నుంచి ఈ విషయాన్ని చెబుతూనే ఉన్నానని ఆయన గుర్తు చేశాడు.వారు టీవీ వినోదం గురించి మాత్రమే ఆలోచిస్తున్నట్లుగా ఉందని, డ్రాఫ్ట్ విధానం అంతకంటే గొప్పదని ఆయన అన్నాడు. ఇది అభిమానులను తప్పకుండా ఆకట్టుకుంటుందని, దీనిని అమలు చేయాలని సూచించాడు. మధ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఉండవచ్చని, కానీ ఐపీఎల్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాడు.

# చరిత్ర సృష్టించిన ముష్ఫికర్ రహీమ్.. బంగ్లాదేశ్ నుంచి తొలి క్రికెటర్‌గా ఘనత

- వందో టెస్టులో శతకంతో మెరిసిన ముష్ఫికర్ రహీమ్
- ఐర్లాండ్‌తో జరుగుతున్న టెస్టులో అరుదైన ఘనత
- ఈ రికార్డు సాధించిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్
- ప్రపంచంలో ఈ ఫీట్ అందుకున్న 11వ ఆటగాడిగా రికార్డు




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ సీనియర్ క్రికెటర్, వికెట్ కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ తన కెరీర్‌లో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. తన వందో టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. ఐర్లాండ్‌తో మిర్పూర్‌లోని షేర్-ఎ-బంగ్లా స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఈ ఘనత సాధించాడు. రెండో రోజు ఆటలో 106 పరుగుల వద్ద ఔటైన ముష్ఫికర్, వందో టెస్టులో శతకం బాదిన తొలి బంగ్లాదేశ్ ఆటగాడిగా, ప్రపంచంలో 11వ క్రికెటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు.తొలి రోజు ఆట ముగిసే సమయానికి 99 పరుగుల వద్ద నాటౌట్‌గా నిలిచిన ముష్ఫికర్, రెండో రోజు తన శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. తర్వాతి ఓవర్‌లో సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకోగానే స్టేడియం మొత్తం హర్షాతిరేకాలతో మార్మోగింది. అతను నెమ్మదిగా ఆడతాడని, కచ్చితంగా సెంచరీ చేస్తాడని బంగ్లా మాజీ కెప్టెన్ మోమినుల్ హక్ ముందురోజే చెప్పిన మాట నిజమైంది.ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా కేవలం 10 మంది మాత్రమే తమ వందో టెస్టులో సెంచరీ చేయగలిగారు. ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ 2022లో దక్షిణాఫ్రికాపై ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ముష్ఫికర్ ఆ జాబితాలో చేరాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ తన వందో టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు చేయడం విశేషం. జో రూట్, హషీమ్ ఆమ్లా, ఇంజమామ్ ఉల్ హక్, జావేద్ మియాందాద్ వంటి దిగ్గజాలు ఈ జాబితాలో ఉన్నారు. అయితే, ఇప్పటివరకు ఒక్క భారత ఆటగాడు కూడా ఈ రికార్డును అందుకోలేకపోవడం గమనార్హం.



గ్లామరస్ ఈవెంట్‌లో క్రిస్టల్-అలంకరించిన గౌనులో అవ్నీత్ కౌర్ స్టన్స్

# గ్లోబల్ ప్లాన్ లో నాని బిగ్ స్టెప్



'దసరా' సినిమాతో తనలోని మాస్ యాంగిల్ ను పరిచయం చేసిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు తన టార్గెట్ ను మరింత పెంచేశాడు. కేవలం పాన్ ఇండియా స్టార్ గా మిగిలిపోకుండా, గ్లోబల్ బాక్సాఫీస్ ను టచ్ చేయాలనే కసి అతనిలో కనిపిస్తోంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ప్యారడైజ్' సినిమా కోసం నాని వేస్తున్న ప్లాన్స్ చూస్తుంటే, టాలీవుడ్ నుంచి మరో అంతర్జాతీయ స్థాయి సినిమా రాబోతోందనిపిస్తోంది. ఈ సినిమాను నాని కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎస్ ఎల్ వి సినిమాస్ అధినేత సుధాకర్ చెరుకూరి ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు చేస్తున్నారు. అయితే పెట్టిన బడ్జెట్ వెనక్కి రావాలంటే కేవలం మన మార్కెట్ సరిపోదు. అందుకే సినిమాను ఇంటర్నేషనల్ ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా ప్రమోట్ చేయాలని టీమ్ డిసైడ్ అయ్యిందట. కథలో ఉన్న ఎమోషన్, రా యాక్షన్ యూనివర్సల్ గా అందరికీ కనెక్ట్ అవుతుందని నాని బలంగా నమ్ముతున్నారు.

దీనికోసం ఒక సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీని సిద్ధం చేస్తున్నారు. లోకల్ మీడియాకే పరిమితం కాకుండా, ఇంటర్నేషనల్ మీడియాను, పాపులర్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ఆహ్వానించాలనే ఆలోచనలో ఉన్నారు. వారికి స్పెషల్ గా సినిమాలోని కొన్ని హై ఆక్టేన్ సీన్స్, మేకింగ్ వీడియోలు చూపించి, వెస్ట్ లో బజ్ క్రియేట్ చేయాలనేది ప్లాన్.

అంతేకాదు, ఈ సినిమా కోసం ఏకంగా హాలీవుడ్ స్టార్ 'రయాన్ రెనాల్డ్స్' పేరును తెరపైకి తీసుకురావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సినిమాను గ్లోబల్ గా ప్రెజెంట్ చేయడానికి లేదా ప్రమోషన్స్ లో భాగం చేయడానికి నాని టీమ్ ఆయన్ను సంప్రదించిందట. ఈ డీల్ ఇంకా ఓకే అవ్వకపోయినా, అసలు నాని టీమ్ ఆలోచనలే హాలీవుడ్ రేంజ్ లో ఉన్నాయని దీన్ని బట్టి అర్థమవుతోంది.

రీసెంట్ గా రిలీజైన 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ చూస్తే ఆ క్వాలిటీ ఏంటో అర్థమవుతుంది. అనిరుధ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్ హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి. కంటెంట్ లో ఆ దమ్ము ఉంది కాబట్టే, నాని ఇంత పెద్ద రిస్క్ చేయడానికి ధైర్యం చేస్తున్నాడు. మొత్తానికి 'ది ప్యారడైజ్' ఇప్పుడు కేవలం ఒక తెలుగు సినిమా కాదు, అదొక గ్లోబల్ ప్రాజెక్ట్. మార్చి 26, 2026న రిలీజ్ కానున్న ఈ సినిమా కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలు ఫలిస్తే, నాని రేంజ్ ఊహించని స్థాయికి వెళ్లడం ఖాయం. మరి ఈ 'గ్లోబల్ స్కెచ్' ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.



ఐశ్వర్య మీనన్ యొక్క తాజా బ్రౌన్ దుస్తుల ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com